



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

పేజీలు 8

శుక్రవారం | 6 ఫిబ్రవరి 2026


# టిడిపిలో జోష్.. యువ "భూపేష్"




## -వైసీపీకి మాస్టర్ స్ట్రోక్

**కడప జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సీపీకి కంచుకోటగా భావిస్తున్న కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మక రాజకీయ అడుగు వేసింది. జిల్లాలో పార్టీని మళ్లీ బలోపేతం చేసి, వైసీపీని ధీటుగా ఎదుర్కోవాలనే స్పష్టమైన లక్ష్యంతో జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ని కడప జిల్లా ఇన్చార్జిగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం గతంలోనే నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో గత రెండు నెలలుగా జిల్లా అధ్యక్ష పదవిని అధికారికంగా భూపేష్ రెడ్డి స్వీకరించమన్నారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికల అవసరాలు, క్షేత్రస్థాయి బలాబలాలను సమగ్రంగా అధ్యయనం చేసిన అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ భూపేష్ రెడ్డినే ఏకగ్రీవంగా ఎంపిక చేయడం వైసిపికి దీటుగా యువనాయకత్వాన్ని ప్రోత్సహించడమే అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇది సాధారణ నియామకం

## -టీడీపీ జిల్లా ఇన్చార్జిగా భూపేష్ రెడ్డి ప్రమాణ స్వీకారంతో మరింత దూకుడు

కాకుండా, జగన్మోహన్ రెడ్డి రాజకీయ పట్టు ఉన్న జిల్లాలోనే యువ నాయకత్వాన్ని ముందుకు తెచ్చే చంద్రబాబు మాస్టర్ స్ట్రాటజీగా పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### 'యువగళం'తో వెలుగులోకి

లోకేష్ 'యువగళం' పాదయాత్రలో భాగంగా జమ్మలమడుగుకు వచ్చిన సమయంలో రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూసేలా చేసిన నాయకుడు భూపేష్ రెడ్డి అన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో విస్తృతంగా వ్యక్తమైంది. కనీవిని ఎరుగని రీతిలో ప్రజలను పోగు చేసి తన సంఘటనా సామర్థ్యాన్ని, క్షేత్రస్థాయిలో మిగతా 2లో



# అంగరంగ వైభవంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

## -వాడవాడల అభిమానంతో కేక్ కటింగ్ కార్యక్రమాలులి

## -వైసీపీ పార్టీలో తనకంటూ ప్రత్యేకత సంపాదించుకున్న భరత్ కుమార్ రెడ్డి

## -కార్యకర్త స్థాయి నుండి డిఆర్‌యుసిసి సభ్యుడి వరకు ప్రస్థానం

**ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్:**తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట కాపుపల్లిలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి చిన్ననాటి నుండి నేటి వరకు తన తల్లిదండ్రులు నేర్పిన మంచితనం నేటికీ కొనసాగుతుంది. శత్రువు కైనా సాయం చేసే గుణం ఉన్న మహోన్నత గుణగణాలలో భరత్ కుమార్ రెడ్డి ఒక్కడు అనడంలో మిగతా 2లో





# కులాల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ చర్యలు

## - మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కులాల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ చర్యలు సాగిస్తోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శ పేరుతో 30 పోలీసు యాక్ట్ ను ఉల్లంఘించి 30 నిమిషాల ప్రయాణాన్ని 8 గంటలకు పెంచి ఆర్భాటాన్ని ప్రదర్శించారని విమర్శించారు. అతని ప్రసంగంలో కూడా కులాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. వైసీపీ అధికారంలో వున్న సమయంలో అసెంబ్లీలో బయటా వారి బాష జిగుప్సాకరమన్నారు. ఇందిరా గాంధీ ద్వారా కూడా గౌరవించబడిన కుటుంబం అశోక్ గజపతి రాజుదని, అటువంటి వ్యక్తిని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ను, అతని కుటుంబ సభ్యులను కూడా దూషించారని, అంతేకాక ఎవరైతే చంద్రబాబు ను ఎక్కువగా దూషిస్తారో, టిడిపి నాయకులను హింసిస్తారో వారికే జగన్ మంత్రి పదవులిచ్చారని గుర్తు చేశారు. అంబటి రాంబాబు చేసిన పనిని ప్రజలందరు గమనించారని, కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టయ్యారని, అటువంటి వారి పట్ల కులం ఆపాదించి కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. తిరుమల లడ్డూ విషయంలో అపచారం చేసి సిట్ నివేదిక లో కూడా తెలిపినా కూడా ప్రజలను మభ్యపెట్టేలా వారికి వారే కితాబిచ్చుకోవటం దారుణమన్నారు. బీసీలకు జగన్ చేసిందేమిటో తెలపాలన్నారు. జగన్ తిరుమల లడ్డూ మిగతా 2లో



సూర్య
www.suryaa.com
YSR KADAPA / ANNAMAYYA
వైఎస్ఆర్ కడప/అన్నమయ్య



## ఏఐ నేర్చుకుని అభివృద్ధిని, అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

### -డాక్టర్ శివరామానంద సరస్వతి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రయోజనార్థం అధునాతన సౌకర్యాలతో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామానంద సరస్వతి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నీ రకాల కొత్త కొత్త హంగులతో, వినూత్న కార్యక్రమాలతో కళాశాల ప్రగతి పథం వైపు పయనించడం అభినందించ దగ్గ విషయమని తెలిపారు. ఏ ఐ టెక్నాలజీపై కళాశాలలో ప్రత్యేకంగా అమ్మాయిలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమమును సద్వినియోగం చేసుకొని, దీని సహాయంతో ఉపాధి అవకాశాల సృష్టికర్తలు గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎదగగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఏడ్యూకేషకన్ వారి సహకారంతో యాభై కొత్త కంప్యూటర్లను, 5జి నెట్ మరియు డిజిటల్ ప్రొజెక్టర్ ను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. మహిళా విద్యార్థులకు ఏఐ శిక్షణ నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి నిపుణులైన వారితో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో నిర్వహించబడుతున్న 5 - రోజుల జెనెరేటివ్ ఏ.ఐ. మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ శిక్షణలో భాగంగా ఈరోజు కంప్యూటర్ ల్యాబ్ లో, ఎక్సెల్ ఆర్ ఆర్గనైజషన్ నుండి విచ్చేసిన వెంకటేష్ కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, సిపిడిసి సభ్యులు మంజునాథ సుధాకర్, విశ్రాంత వైద్యులు డాక్టర్ మార్కారెడ్డి, అలమ్ని ప్రెసిడెంట్ అచ్యుత రామారావు, ఏఐ స్పెషల్ ట్రైనర్ వెంకటేష్ మరియు డాక్టర్ సులోచన , మహిళా సాధికారతా సభ్యులు డా. సబితా, శ్రీమతి గురమ్మ, శ్రీమతి పర్వీన్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో విఆర్ఎ పై కారం కొట్టి కత్తులతో దాడి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** కోడూరు మండలంలోని ఓబనపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఎ కనపర్తి మణిపై గుర్తుతెలియని వ్యక్తులు కళ్లల్లో కారం కొట్టి కత్తులతో తీవ్రంగా దాడి చేశారు. ఆయన మంగళవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో చిట్వేలి బ్రిడ్జి సమీపంలో ఈ ఘటన జరిగింది. ఈ దాడిలో వీఆర్ఏ మణికి తీవ్ర గాయాలవడంతో, స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించినట్లు సమాచారం ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి, దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఇది ఒక కుట్ర పూరితంగా జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ముక్కా సుబ్బమ్మ భౌతిక కాయానికి నివాళులు

### -ముక్కా రూపానంద రెడ్డి, వరలక్ష్మి.

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే నియోజకవర్గంలోని ఓబులువారిపల్లి మండలం ముక్కా వారిపల్లి గ్రామం లోని ముక్కా పార్ధ రెడ్డి, ఓబుల్ రెడ్డి తల్లి అయిన ముక్క సుబ్బమ్మ మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి)సందేహం లేదు అని అటు ప్రజలు ఇటు పార్టీ కార్యకర్తలు అంటుంటారు. ఫిబ్రవరి 5 గురువారం భరత్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వాడవాడలా ఆయన ను అభిమానించే ఆరాధించే అభిమానులు పార్టీ కార్యకర్తలు ఒక పండుగలా చేసుకోవడం చూస్తుంటే ప్రజల్లో ఇంతటి అభిమానం ఎలా సాధించాడు అంటూ విమర్శకులు సైతం ఆలోచింపజేసే విధంగా ఉంది. అంతేకాకుండా జన్మదినోత్సవం సందర్భంగా ఉదయం భరత్ కుమార్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఐఫోన్లు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాలు మరియు పేదలకు వస్త్ర దానం చేసి తన ఉదారతను చాటుకున్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఇంతటి అభిమానాన్ని నాపై చూపించిన ప్రతి ఒక్క కార్యకర్తకు అభిమానికి శ్రేయోభిలాషికి మిత్రులకు నా కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇలాగే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడుకుంటానని నా స్థాయి వరకు ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా ముందు వరుసలో నేనే ఉంటూ వారికి అండగా నిలబడతానని ఈ సందర్భంగా వారికి హామీ ఇస్తూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ జైపాల్ రెడ్డి సాయంకాలం ప్రింట్ మీడియా ప్రతినిధి మన్యం చిన్నయ్య మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్ అలీ మాజీ ఎంపీటీసీ ఖలీల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరు నారాయణరెడ్డి, గ్రామస్తులు నిఖిల్ కొట్టే, చంద్రశేఖర్ రెడ్డి గోపి మాజీ ఎమ్మెల్యే జీవీ ప్రసాద్ కుమారుడు వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్యే చెన్నయ్య కోడలు అన్నపూర్ణాదేవి పవన్ రెడ్డి మహేష్ అజీమ్ శివ రమేష్ హంపి శ్రీను సుధా మహమ్మద్ నరేంద్ర షఫీ దివాకర్ రెడ్డి హేమంత్ తదితరులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## టీడీపీలో జోష్,,యువ "భూపేష్"

(మొదటి పేజీ తరువాయి)పటుత్వాన్ని అప్పుడే నిరూపించారు. ఆ సంఘటనే భవిష్యత్ రాజకీయాల్లో ఆయన పాత్రపై అధిష్ఠానానికి స్పష్టమైన సంకేతం ఇచ్చిందని నేతలు చెబుతున్నారు. దేవగుడి నారాయణరెడ్డి కుమారుడిగా, మాజీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి రాజకీయ వారసుడిగా భూపేష్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, కేవలం వారసత్వంపై కాకుండా పోరాటంతోనే తన గుర్తింపును సంపాదించుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకొని అమలు చేస్తూ, చిన్న వయసులోనే ఎమ్మెల్యే టికెట్‌కు అర్హుడనే పేరు తెచ్చుకున్నారు.

### పులివెందులలోనే వైసీపీకి షాక్

2024 ఎన్నికల్లో కూటమిలో భాగంగా జమ్మలమడుగు టికెట్ బీజేపీకి కేటాయించడంతో భూపేష్ రెడ్డికి ప్రత్యక్షంగా అవకాశం దక్కలేదు. అయినా రాజకీయంగా వెనక్కి తగ్గకుండా చిన్నాన్న ఆదినారాయణ రెడ్డి, తండ్రి నారాయణరెడ్డిలతో కలిసి కూటమి తరపున పూర్తి స్థాయిలో పనిచేశారు. ఎంపీ అభ్యర్థిగా కడప పార్లమెంటు పరిధిలోని కడప, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేలు అనే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి బలపడేందుకు కీలక పాత్ర పోషించారు. ప్రత్యేకంగా పులివెందుల నియోజకవర్గంలోనే వైసీపీ ఎంపీ అభ్యర్థి వై.ఎస్. అవినాష్ రెడ్డి ఓటింగ్ శాతాన్ని గణనీయంగా తగ్గించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మిగతా నియోజకవర్గాల్లోనూ కూటమి పైచేయిగా నిలవడంలో భూపేష్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించినట్టు పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

### 42 ఏళ్లకే జిల్లా పగ్గాలు

ఎంపీగా ఓడిపోయినా భూపేష్ రెడ్డి కడప జిల్లా ప్రజల మనసును గెలిచారన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత కడప జిల్లాలో నిర్వహించిన టిడిపి మహానాడు కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు, పులివెందుల నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసిన రామగోపాల్ రెడ్డి విజయంలో, అలాగే ఇటీవల జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపులోనూ భూపేష్ రెడ్డి కీలకంగా వ్యవహరించారనే పేరు తెచ్చుకున్నారు. 42 ఏళ్లకే కడప జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన యువ నాయకుడిగా భూపేష్ రెడ్డి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు సాధించనున్నారు. ఇన్నాళ్ల కష్టానికి సరైన న్యాయం జరిగిందని కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భావిస్తుండగా, తనపై మరింత బాధ్యతను ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్‌కు, సహకరించిన ప్రతి ఒక్కరికీ భూపేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

### సంబరాల్లో టీడీపీ శ్రేణులు

2024 ఎన్నికల్లో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీపై మంచి విజయాలు సాధించడం, ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలు యువ రక్తం కు తోడు, అనుభవజ్ఞులు కొనసాగుతుండడం, వైయస్ ఫ్యామిలీతో ఢీకొట్టగలిగే శక్తి సామర్థ్యాలు, కుటుంబ సామర్థ్యం ప్రస్తుతం టిడిపిలో ఉన్నాయి ఎమ్మెల్యేలకు, యువ నాయకులకు ఉండడంతో అటు టిడిపి ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులకు తోడు భూపేష్ తీసుకొస్తున్న యువశక్తి కలయికతో కడప జిల్లాలో వైసీపీ రాజకీయాలకు చరమగీతం పడే దిశగా పరిణామాలు సాగుతున్నాయన్నది టీడీపీ శ్రేణుల బలమైన విశ్వాసంగా మారింది.

## డిజిట్ లిటరసీపై అవగాహనా కార్యక్రమము

**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (చీూ) యూనిట్-9, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన శివాజీ నగర్ గ్రామంలో గ్రామ ప్రజలకు డిజిటల్ లిటరసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీూ వాలంటీర్లు గ్రామ వీధుల్లో ప్రజలను ఒకచోట సమీకరించి, ఇంట్లోనే ఉండి ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ సేవలను సురక్షితంగా ఎలా ఉపయోగించాలో వివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రాడ్ కాల్స్‌కు స్పందించకూడదని, అనుమానాస్పదమైన వెబ్ లింకులు, ుూఖ ఫైళ్లను ఓపెన్ చేయరాదని, నకిలీ బ్యాంక్ కాల్స్, ుూ మోసాలు, ఆన్‌లైన్ పేమెంట్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాక్టికల్ ఉదాహరణలు మరియు వీడియో ప్రదర్శనల ద్వారా గ్రామ ప్రజలకు వివరించారు. డిజిటల్ సేవలను వినియోగించేటప్పుడు అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం, వ్యక్తిగత సమాచారం (పాస్‌వర్డ్) ఎవరికీ తెలియజేయకూడదనే అంశాలను సవివరంగా స్పష్టీకరించారు. సైబర్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు మరియు నివారణ చర్యలపై కూడా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం చీూ యూనిట్-9 వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




## కులాల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)విషయంలో చేసిన పాపం పై ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే, అంత ఆగ్రహంగా మాట్లాడతారా అని ప్రశ్నించారు. గతంలో వివేకానంద రెడ్డి హత్య తర్వాత నారాసుర రక్త చరిత్ర అని వైసీపీ వారు కూడా దుష్ప్రచారం చేశారన్నారు. ప్రజలు నిజానిజాలు గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిశెట్టి బాబు, టప్పా మహబూబ్ బాష, కూనపూరి రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలలో సంకష్టహర చతుర్థి

### -విఘ్న నాయకుడికి ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శివాలయాలలో గురువారం, సాయంత్రం ఐదు గంటల నుండి సంకష్టహర చతుర్థి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత చిట్వేలి లో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో గణాలకు అధిపతి విఘ్నేశ్వరుడు పంచామృతాభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా చిట్వేలి వాస్తవ్యులు శంకరయ్య, ధర్మపత్ని సంధ్య, కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. చిట్వేలి శివాలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశేష పూజలు నిర్వహించడంతోపాటు ప్రత్యేక అలంకారాలు స్వామివారికి నిర్వహించి భక్తులకు మహా మంగళహారతి అందజేశారు. ఆయా ఆలయాలలో స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆయా ఆలయాల నిర్వహకులు ఏర్పాటు చేశారు.

## ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుంది..!

### - డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి..

### - మంచి మార్కులు సాధిస్తే గుర్తింపుతో పాటు బహుమతులు అందజేస్తా..



**బద్వేల్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఇష్టపడి చదివితే రానున్న రోజులలోఉజ్వల భవిష్యత్తు లభిస్తుంది అని డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. బద్వేలు పట్టణము లోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను గురువారం సందర్శిం చారు.ఈ సందర్భం గా విద్యార్థులను ఉద్దేశించిఆయన మాట్లాడుతూ పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన తీపి గుర్తులు గుర్తొస్తున్నాయని ఆయన పిల్లలకు వివరించారు. అనంతరం పాఠశాలలోని , మౌలిక వసతులు, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి పాఠశాల సిబ్బంది ని అడిగి తెలుసు కున్నారు.బద్వేల్ లోని ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న 500 మంది విద్యార్థుల కు కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్య నారాయణరెడ్డి గారు మెటీరియల్ ను వితరణ చేసారు. సూర్య నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాను కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని అని చెప్పు కొచ్చారు. మీరు బాగా చదివి మీ పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును జిల్లా స్థాయిలో నిలబడేలా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.అలాగే మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతులు ఇస్తానని వాగ్దానం చేసారు. పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైనచర్యలుతీసుకుంటామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గారినీ ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ వెంకట సుబ్బారెడ్డి గారు యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.మురళీకృష్ణ, కొండయ్య, సగిలి బాలయ్య, ఆర్.రమణ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,టీడీపీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్,గాజులపల్లి శంకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్,జయ రామి రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు,కొంకుల రాంబాబు బద్వేలు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు,అరవ శ్రీనివాస రెడ్డి,కల్లూరి దుగ్గి రెడ్డి,శంకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,చిన్నప్ప రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.







## స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర కార్యక్రమానికి నోచుకోని బద్వేల్ ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు..!

### -ఎమ్మార్వో,రిజిస్టర్ కార్యాలయం పాత కోర్టు భవనాల సమీపంలో తొలగించని చెత్తా

### -ప్రమాద అంచున ఆర్డీవో కార్యా యం సిబ్బంది ఏర్పాటు చేసిన లెటిన్ గుంత



**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయ భవనాలు వివరాల్లోకెళితే ఆర్డీఓ , ఎమ్మార్వో ,సబ్ రిజిస్టర్ ,పాత కోర్టు భవనశీ,ఎంపిడిఓ అర్బన్ పోలీస్ స్టేషన్ కార్యాలయల సమీపంలో ప్రదేశాలు చెత్తాచెదారాలతో నిండి ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయానికి పని నిమిత్తమై అధిక సంఖ్యలో ప్రజలు సందర్శిస్తూ ఉంటారు. పట్టణంలో ప్రతినెల మున్సిపల్ కమిషనర్ ఆర్ డి ఓ ద్వారా నిర్వహించే స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర అధికారులకు ఇతర శాఖలకు సంబంధిత కార్యాలయాల ముందు చెత్తాచెదారాలు నిండుకోవడంతో అంతర్యం ఏమిటి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు కూడా తమ కార్యాలయాల ముందు చెత్త ఉన్నప్పటికీ వాటిపై మున్సిపల్ అధికారులకు చెప్పి తొలగించుటపై శ్రద్ధ చూపకపోవడం పట్ల ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజలు విస్మరిస్తున్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ అనే కార్యక్రమాన్ని ఆర్భాటంగా ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమాశీ పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రధాన కోడలలో మానవహారం చేపట్టి గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూవిద్యార్థులు ప్రజలచే అధికారులు ప్రమాణాలు చేయిస్తూ చెత్త లేని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రగా బద్వేల్ మున్సిపాలిటీని చేసేందుకు పాటుపడదామని ప్రజలచే ప్రమాణాలు చేయించే అధికారులకు వారి వారి కార్యాలయం ముందే చెత్త తో నిండిపోయిన దృశ్యాలు కనపడకపోవడం చాలా దారుణమని ప్రజలు విమర్శిస్తున్నారు. దీనికి తోడు మున్సిపల్ సిబ్బంది కార్యాలయాల సమీపంలో చెత్తను ఎత్తిన పాపాన పోలేదని కార్యాలయాలకు సందర్శించిన పలువురు సిబ్బంది పనితీరుపై విమర్శలు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు పట్టణంలోని ప్రధాన నాలుగు రోడ్ల తప్ప మున్సిపాలిటీ వార్డులలో అధికారులు పర్యటిస్తే స్థానిక ప్రజలు శానిటేషన్ వల్ల ఇబ్బందులు గురవుతున్న విషయం అధికారులకు అర్థమవుతుందని ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగాగత కొన్ని సంవత్సరాల క్రిందట బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ ముందు ప్రధాన రహదారికి అనుసంధానంగా సైడ్ కాలవలను నిర్మిస్తే ఆ కాలవలపై బండలు లేకపోవడంతో ప్రధాన మురికి కాలువ లోని వ్య ర్థాలతో తొలగించకపోవడంతో మురికి కాలువ నిరుపయోగంగా మారి మద్యం బాటలతో చెత్త చదరాలతోనిండి దుర్గంధమైన వాసన వస్తుందని ఆ రోడ్డున ప్రయాణించే ప్రజలు విమర్శించుకోవడం కోసమేరుపు అంతేకాకుండా మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సానిటేషన్ శుభ్రపరిచే కార్మికులు ప్రధాన రహదారిపై ఉన్న చెత్తాచెదారాలన్నీ సైడ్ కాలువలలోకి ఊర్చడం ద్వారా చెత్తతో కాలువలని నిండి పోవడంతో ఉన్నఫలంగావర్షాలు వచ్చినప్పుడు కాలవలో వెళ్ళవలసిన మురికి నీరంతా ప్రధాన రోడ్లపై నిర్వహిస్తాయని ఆందోళన చెందుతున్నారు. బద్వేల్ ఆర్డిఓ కార్యాలయానికి సంబంధించిన సెప్టిక్ ట్యాంకను నిర్మాణం చేసి దానిపై మూత తొలగిపోవడంతో దాని చుట్టూ పిచ్చి మొక్కలు అధికంగా మొలచి ఉండడం అటు మున్సిపల్ సిబ్బంది గానీ సంబంధిత కార్యాలయ అధికారులు స్పందించకపోవడంతో దుర్గంధపరమైన వాసనతో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఈ సమస్యలపైదృష్టి సారించి ప్రభుత్వ కార్యాలయ సమీపంలో పేరుకుపోయిన చెత్తను , పిచ్చి మొక్కలను తొలగించి సెప్టిక్ ట్యాంక్ పై మూతను వేసే విధంగా చర్యలు చేపట్టా లని స్థానికులు కోరుకుంటున్నారు.

## ఎన్నికల్లో చిత్తుగా ఓడిన వైసిపి నాయకులకు బుద్ధి రాలేదు

### - శాంతి భద్రతలకి భంగం కల్పిస్తే కఠినచర్యలు తప్పవు

### - తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరిక

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో చిత్తుగా ఓడినా వైసిపి నాయకులకు బుద్ధి రాలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.గురువారం ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆదేశాల మేరకు బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి సీనియర్ నాయకులు మోడెం సిద్ధప్ప,ముసలికుంట నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, పట్టణ కార్యదర్శులు రమేష్,నాగరాజు, ఆదినారాయణ, కె.వి నాగరాజు, దుబ్బిగాళ్ల భాస్కర్,మస్తాన్ వలి,రవి నాయక్,శ్రీరాములు,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు ముద్దుకృష్ణమ నాయుడు,పట్టణ అధ్యక్షులు ప్రణయ్ రాయల్, జాఫరన్నీషా, హసీనా తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన కాలంలో వైసీపీ విధ్వంసకర,అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయి ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు.ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వైసీపీ అధినేత జగన్,ఆ పార్టీ నాయకులు తీరు మారలేదని విమర్శించారు.గత వారం రోజులుగా వైసిపి శ్రేణులు రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో ప్రశాంతంగా ఉన్న ఏపీలో అల్లర్లు సృష్టించి కల్తీ నెయ్యి బాగోతాన్ని దారి మరల్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని విమర్శించారు.మాజీ మంత్రి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.ఆవు లేదు,పాలు లేదు కల్తీ నెయ్యితో ఏడుకొండల వాడి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీ నేతలకు తగిన శాస్తి జరగాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# విద్యార్థులకు పాదరక్షల వితరణ



- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచన
- చదువు, ఆరోగ్యంపై మార్గదర్శకం
- సేవతో మనసులు గెలిచిన
- వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి
- థాంక్యూ సార్' అంటూ విద్యార్థుల ఆనందం

**వల్లూరు మేజర్‌న్యూస్ :** సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన లక్ష్యంతో, తన విధులతో పాటు సేవాభావాన్ని కొనసాగిస్తున్న వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి అందరి మనసులు గెలుచుకున్నారు, వల్లూరు మండల పరిధిలోని ఎస్సీ బాలుర హాస్టల్ లో నివసిస్తూ చదువుకుంటున్న విద్యార్థులకు ఆయనచెప్పులవితరణకార్యక్రమాన్ని నిర్వహించారు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల ఆరోగ్యం, భద్రత కోసం పాదరక్షలు అందించడం జరిగిందనితెలిపారు,ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా గుర్తించి, ఒక్కొక్కరికి స్వయంగా చెప్పులుఅందించడంఆయనసేవాభావానికి నిదర్శనంగా నిలిచింది, చెప్పులు అందుకున్న విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, "థాంక్యూ సార్" అంటూ ఎస్సై శివ నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, విద్యార్థుల ముఖాల్లో కనిపించిన ఆనందమే ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, ఈ సందర్భంగా ఎస్సై శివనాగిరెడ్డి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ ఎవరు కూడా చెడు అలవాట్లకు దగ్గర కాకూడదని స్పష్టంగా సూచించారు, బీడీలు, సిగరెట్లు, మద్యం వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని, ఇటువంటి అలవాట్లు ఆరోగ్యాన్ని నాశనం చేసి భవిష్యత్తును చీకటిమయం చేస్తాయన్నారు, చదువే లక్ష్యంగా జీవించాలని, ఆరోగ్యమే మన జీవితంలో అత్యంత ముఖ్యమని తెలిపారు, మంచి ఆరోగ్యం ఉంటేనే చదువులో రాణించగలమని, ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, అలా ఎదిగితే మిమ్మల్ని కన్న తల్లి-తండ్రులకు, చదువు నేర్పిన ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలుస్తారని చెప్పారు,ఇక్కడహాస్టల్‌లో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరిన తర్వాత మళ్లీ ఇదే హాస్టల్‌ను సందర్శించి సేవాభావంతో ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించారు, ప్రభుత్వం విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మంచి వసతులు,బట్టలు ఇస్తూ, బుక్స్ పంపిణీ చేస్తూ, భోజనం స్నాక్స్‌తో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని ప్రతి ఒక్కరూ చిన్న వయసులో చదువు పైన శ్రద్ధ పెట్టి చదువుకొని గొప్పగా ఎదగాలని సూచించారు, ఆయనతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..



# రాయలసీమపై కపట ప్రేమ

- వైకాపా నిరసన సభ విడ్డూరం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాయలసీమపై వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొసలి కన్నీరు కార్చడం, కపట ప్రేమ ప్రదర్శించడం హాస్యాస్పదమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. పోతిరెడ్డిపాడు వద్ద రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలంటూ వైకాపా నాయకులు నిరసన సభ చేపట్టడం విడ్డూరమన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి పర్యావరణ అనుమతులు లేవంటూ జాతీయ హరిత ట్రిబ్యునల్ 2021 జులై 7న స్టే ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. స్టే వెకేట్ చేయించి, అనుమతులు తెప్పించి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ని ఎందుకు పూర్తి చేయలేదో జగన్, వైకాపా నాయకులు రాయలసీమ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి వెంకట సుబ్బయ్య నామినేషన్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి వైయస్సార్‌కడపజిల్లాలోని పలువురు పోటీపడు తున్నారు. ఏపిసిసి కార్యాలయం నోటిఫికే షన్ విడుదలచేయడంతోఆసక్తి గవ. యువ కాంగ్రెస్ నాయ కులు సదరు పదవికి పోటీకి సిద్ధమై తమఅదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.యువజన కాంగ్రెస్ కడప జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు,సిద్ధవటం మండలం కడపాయపల్లి గ్రామ నివాసి అయిన నందిమండలం వెంకట సుబ్బయ్యగురువారంఈపదవికి నామినేషన్‌దాఖలుచేశారు.ఈ సందర్భంగా పిసిసిఅధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు

# జిల్లా స్థాయి బీసీ సదస్సును జయప్రదం చేయండి

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన పులివెందుల బీసీ సంఘం నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థలో బి.సి. లకు 42% రిజర్వేషన్ అమలు, సమగ్ర కులగణన చేపట్టాలని ఫిబ్రవరి 8 ఆదివారం ఉదయం 10 గంవకు కడప బి.సి. భవన్ లో జరుగు జిల్లా స్థాయి సదస్సు ను జయప్రదం చేయాలని స్థానిక కార్యాలయంలో ఆహ్వాన పత్రికలు విడుదల చేసిన పులివెందుల బీసీ సంఘం నాయకులు పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ,బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు, ప్రశాంత్ కుమార్, బీసీ నాయకులు దాసరి చంద్రమౌళి ,రాచకుంట శ్రీనివాసులు, అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవా చారి పిలుపునిచ్చారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనరాష్ట్రంలోదాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయి. గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. "పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం,హోదాల్లోనూఅవకాశాల్లోనూ సమానత్వం" ఇవి భారత రాజ్యాంగంలో మొదటి పేజీలో మనకు మనం రాసుకున్న మూల సూత్రాలు ఈ మహోన్నత లక్ష్యాలతో ఒక న్యాయపూర్వక సమాజాన్ని నిర్మించాలని సంకల్పించి 76 సంవత్సరాలు కావస్తున్నా ఈ లక్ష్య సాధనకు అవసరమైన సమగ్ర కులగణన ఇప్పటికీ జరగలేదంటే ఎవరు ఎంత వెనుకబడి ఉన్నారు? ఎవరికి ఎంత అన్యాయం జరుగుతోంది? మన రాజ్యాంగ లక్ష్యాలు ఎంత దూరంలో ఉన్నాయి? ప్రశ్నలకు సమాధానాలు మనకు డేటా లేకపోవడం వలన తెలియడంలేదు. కులాల వారీగా సామాజిక-ఆర్థిక స్థితిగతులు, సంపద పంపిణీ మరియు అవకాశాల అసమానతలు స్పష్టంగా తెలియకుండా పోయాయి. ఫలితంగా వెనుకబడిన వర్గాల (బిసి) జాబితాలో ఉన్న కులాలు రాజకీయ శక్తి, విద్య, ఉద్యోగాలు మరియు ఆర్థిక వనరులలో తమకు రావాల్సిన హక్కులను కోల్పోతున్నాయి. కులగణన జరగకపోవడంవల్ల ఏర్పడుతున్న నష్టాలు అపారమైనవి కులగణనను కేవలం జనాభా లెక్కలకు పరిమితం చేయకుండా, కులాల వారీగా ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక స్థితిగతులు, సంపద పంపిణీ మరియు అవకాశాల సమానత్వాన్ని తెలుసుకునే విధంగా సమగ్రంగా జరిపించాలి. కులగణన జరగడంవల్ల లభించే ప్రయోజనాలు అణగారిన వర్గాలకు రావాల్సిన రిజర్వేషన్లు సామాజిక కార్యక్రమాలు మరింత లక్ష్యబద్ధంగా అమలు చేయవచ్చు. కుల వ్యవస్థ ద్వారా ఏర్పడుతున్న అడ్డంకులను గుర్తించి పరిష్కరించవచ్చు. దాగివున్న కఠిన వాస్తవాలను సమాజం ముందు పెట్టవచ్చు.ఈ నేపథ్యంలో జరుగుతున్న సదస్సులో మేధావులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ఈ అంశంపై చర్చలు జరిపి, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే వ్యూహాలను రూపొందించడానికి హాజరు కావాలని వారు కోరారు.

# 10వ తరగతి బాలికలకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండల పరిధిలోని పెండ్లమర్రి సమీపంలో గల కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి మరియు ఇంటర్ చదువుతున్న 100 మంది బాలికలకు పబ్లిక్ పరీక్షలు వ్రాయడానికి అవసరమైన అట్టలు, పెన్నులు, స్కేల్లు , పౌచ్ లు వంటి స్టేషనరీసామాగ్రిని గురువారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షల పట్ల భయం వీడాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలోయస్.ఓ.రెడ్డిజ్యోతి,ఉపాధ్యాయునిలు, సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, ప్రతినిధులు పి. శ్రీనివాస రెడ్డి, యం. రాజా శేఖర్ రెడ్డి కస్తూరి గాంధీ పాఠశాల సీబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్య ఉప కేంద్రానికి అనారోగ్యం



**పీలేరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో కేంద్రమైన పీలేరు పట్టణంలో పంచాయతీ స్థలంలో 20 సంవత్సరాలకు మునుపు నిర్మించిన రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్యం పట్టుకుంది. ఆర్టీసీ బస్టాండు వారపు సంత ప్రతి దినం జనాలతో రద్దీగా ఉండే స్థలంలో పీలేరు మండలం రేగల్లు తలపల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించారు. ఆరోగ్య కేంద్రాలలో ప్రతినిత్యం గ్రామాలకు చెందిన మహిళలు ఎక్కువగా వచ్చి పరీక్షలు చేయించుకుని ఇంజక్షన్లు వేయించుకొని వెళ్లేవారు. ఈ రెండు ఆరోగ్య కేంద్రాలలో ఉన్న వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి గర్భిణీలను పరిశీలించి పరీక్షించి పీలేరులోని వైద్య కేంద్రాలకు వెళ్ళమని సలహా ఇచ్చేవారు. ప్రతి మంగళవారం బుధవారం రెండు రోజులలో గర్భిణీలతోపాటు ఇతర రోగులు కూడా వచ్చి పరీక్షలు చేయించుకుని వెళ్లేవారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ వైద్య కేంద్రాలకు అనారోగ్యం చుట్టుకుంది . ఈ భవనాలకు పక్కనే ఆర్టీసీ గ్యారేజీ లోని వీటితోపాటు ఆ ప్రాంతంలోని మురికి నీరుఅంతయుకాలువలుద్వారా ప్రవహించి అయ్యప్ప నాయిని చెరువుకు పోతున్నాయి. కాంట్రాక్టర్ భవనాలను సరిగా నిర్మించకపోవడంతో వర్షాకాలంలో అవితడుస్తుండడంతోమందులుఇంజక్షన్లు పాడవుతున్నాయి.ప్రస్తుతంఆరోగ్యం ఉప కేంద్రాలు సచివాలయాలలోనడుస్తున్నాయి.గత మూడు సంవత్సరాలుగా భవనాలు నిరుపయోగంగా ఉండడంతో భవనం చుట్టూ పిచ్చి మొక్కలు, కంపల పొదలగా మారాయి. చుట్టుపక్కల ఉన్నవారు మూత్రశాలలుగా ఉపయోగించుకుంటున్నారు.ఇంతవరకు జిల్లా వైద్యశాల అధికారులు గాని , స్థానిక వైద్య అధికారులు కానీ స్పందించడం లేదు. ఇక్కడ వంద పడకల ఆసుపత్రి ఉన్నందున ప్రతి ఒక్కరూ వైద్యశాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు పీలేరుకు వచ్చి భవనాలను పరిశీలించి వాటిని నిర్మూలించి వాటి స్థానంలో కొత్త భవనాలుఏర్పాటు చేస్తే ఈ వైద్యశాలలకు పూర్వ వైభవం వస్తుంది అని స్థానికులు తెలిపారు.



# వైసీపీ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించండి




### పోతుల సాయినాథ్..

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో గురువారంతంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కల్తీ నెయ్యి అంశంపై వైసీపీ పార్టీ నేతలు చేస్తున్న తీరు చూస్తుంటే చాలా దారుణంగా ఉందని హిందూ భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా గత ప్రభుత్వం దేవాలయాలపై దాడుల చేశారని, వైసీపీ నాయకులు మాట్లాడుతున్న తీరును టీటీడీ కల్తీ నెయ్యి కాకుండా వందల కోట్లు దేవాలయ ఆస్తులు అమ్మేసి సొమ్ము చేసుకోవాలని గత ప్రభుత్వం చేసింది తప్పును కప్పుకోవడానికి రోడ్డుపైకి వచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు బూతులతో తిడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డి,బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి జోగి రమేష్ అంబటి రాంబాబు ప్రవర్తించే తీరు రాష్ట్ర ప్రజలు అన్ని గుర్తుపెట్టుకుని ఉంటారని,వైసీపీ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించండి అని అన్నారు.కల్తీ నెయ్యి విషయంలో ఎంతటి వారు తప్పు చేసినా శిక్షకు అర్హులని మీ మాట తీరును మార్చుకొని ప్రజా సమస్యల పైన విద్యార్థుల భవిష్యత్తు పైన రాష్ట్ర అభివృద్ధి పైన దృష్టి సారించాలని కోరారు. ఇదేవిధంగా ఉంటామని ఉంటే తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని మండలలో ఇంటింటికి వెళ్లి ప్రజల దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమాన్ని చేపడతామని సాయినాథ్ హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజారి సురేంద్ర ప్రధాన, కార్యదర్శి మార్జోల్ల సుదర్శన్, కామాక్షి ఆంజనేయులు, తోట చంద్రమోహన్, భరత్ నాయక్, పవన్ కుమార్, రాకేష్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నియోజక వర్గంలో రజకుల కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం ఒక ఎకరా స్థలం కేటాయించాలని ప్రొద్దుటూరు నియోజక వర్గరజకులఅధ్యక్షుడుచెంద్రాయుడుకోరారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో కూడా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సారాల నుండి తాము కమ్యూనిటీ హాల్ కోసం పోరాడుతున్నా ఫలితం లేదని, ప్రస్తుతం ఎమ్మెల్యే, ప్రభుత్వం కూడా కమ్యూనిటీ హాల్ ల ఏర్పాటు విషయంలో అనుకూలంగా ఉన్న నేపథ్యంలో తాము ఎమ్మెల్యే ని, తహసీల్దార్ ద్వారా ప్రభుత్వాన్ని కోరామనివివరించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయాల కోసం 'రైతులను బలి చేస్తున్న కూటమి ప్రభుత్వం

### పోతిరెడ్డిపాడు రిజర్వాయర్ వద్ద "రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేతపై తీవ్ర నిరసనలు"

**వేముల మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రజల హక్కులు,రైతుల నీటి అవసరాలనువిస్మరించిరాజకీయప్రయోజనాల కోసమే పోతిరెడ్డిపాడు వద్ద రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని ఆరోపిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 'చలో పోతిరెడ్డిపాడు' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వైఎస్‌ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం కి మద్దతుగా వేముల మండలం నుంచి మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,సర్పంచ్ శ్రీనివాసులు,నాయకులు ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి,రాఘవ రెడ్డి,బొజ్జ శివశంకర్ రెడ్డి,వర్ర రవీంద్ర రెడ్డి,సుదర్శన్ రెడ్డి పాల్గొ న్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పోతిరెడ్డిపాడు రిజర్వాయర్‌ను సందర్శించి ,రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి తీవ్ర నిరసనవ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల



పథకంకేవలంఒకప్రాజెక్టుమాత్రమేకాదని,ఇది రాయలసీమ రైతుల జీవనాధారమనిఅన్నారు.రాజకీయఒత్తిళ్లు,ఇతరరాష్ట్రాలప్రయోజనాలకోసం ఈ పథకాన్ని నిలిపివేయడం రాయలసీమ ప్రజలపై చేసిన ఘోర ద్రోహమని తీవ్రంగా విమర్శించారు.నీటిహక్కులసాధన కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటంచేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని..నినాదాలతో నిరసన తెలియజేశారు.

# కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా

### - టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ఆరోగ్యపరమైన సమస్యలు వాటిలినప్పుడు సీఎం సహాయ నిధి పండు వల్ల వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందనిటిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన మన నియోజకవర్గ లబ్ధిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా మంజూరైన రూ. 20,84,969/- విలువైన చెక్కులను గురువారం స్థానిక టిడిపి కార్యాలయము నందు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రితిష్ రెడ్డి అందజేశారు. నిరుపేద పేద కుటుంబాలకు అత్యవసర సమ్మయాలలో ఆరోగ్య సమస్యలు వాటిలినప్పుడు హార్దిక స్థోమత లేని వారికి మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న ఈ ఆర్థిక సాయం ఒక భరోసాలా నిలుస్తోంది. నియోజకవర్గంలో ఆపదలోఉన్నప్రతిఒక్కరికీఅండగా నిలవడమే మా బాధ్యత. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో ఇండస్ట్రియల్ మూవీ వర్క్‌షాప్

### - హాజరైన ప్రొడ్యూసర్ అరవింద్ మండెం,డైరెక్టర్ మధుదీప్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ మరియు ఫిలిం మేకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఇండస్ట్రియల్ మూవీ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూవీ ప్రొడ్యూసర్ అరవింద్ మండెం మరియు డైరెక్టర్ మధుదీప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మధుదీప్ మాట్లాడుతూ నేటి ఇంజినీరింగ్ విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్,సృజనాత్మకత,కమ్యూనికేషన్ నైపుణ్యాలతో కూడి ఉండాలని తెలిపారు. ఇంజినీరింగ్‌లో నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానం సినిమా రంగంలో ఆధునిక టూల్స్ వినియోగించడానికి ఎంతో ఉపయోగపడుతుందని,నిరంతర సాధన, సరైన మార్గదర్శనం మరియు ప్రాక్టికల్ అనుభవం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఇష్టమైన రంగంలో విజయం సాధించవచ్చునన్నారు.చిత్ర పరిశ్రమపై ఆసక్తి గల విద్యార్థులకు పరిశ్రమల్లో జరుగుతున్న ప్రక్రియలను వీడియో రూపంలో ఎలా చూపించాలి,టెక్నికల్



విషయాలను సులభంగా ఎలా అర్థం చేసుకోవాలనే అంశాలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమన్నారు.కెమెరా హ్యాండ్లింగ్,వీడియో ఎడిటింగ్,ప్రొడక్షన్,ప్రెజెంటేషన్ స్కిల్స్ వంటి అంశాలు నేర్చుకోవడం ద్వారా సినీ పరిశ్రమలో ఉద్యోగాలు సాధించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ కన్వీనర్ వై.ప్రదీప్ కుమార్,ఫిలిం మేకర్స్ క్లబ్ కోఆర్డినేటర్ రియాజ్ అలీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ అందుకున్న వారిని అభినందించిన ఉపాధ్యాయ బృందం

**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎస్ యండి ఇలియాస్ అహమ్మద్ ఆధ్వర్యంలో కడప జిల్లా సమగ్ర శిక్ష నుండి రిపబ్లిక్ డే రోజున జిల్లా బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ అందుకున్న యంఆర్ సి కంప్యూటర్ ఆపరేటర్ టి.భాస్కర్ ను ,మైదుకూరు క్లస్టర్ కాంప్లెక్స్ సిఆర్ యంటి కె.విశ్వరూపాచారి నీ, జట్ పి హెచ్ స్ మైదుకూరు ఆర్ట్ టీచర్ జె.ప్రభాకర్ లను శాలువా పూలమాల వేసి ఘనం గా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల మండల విద్యాధికారి -2. నరహరి శర్మ మాట్లాడుతూ మైదుకూరు మండలం నుండి అవార్డులు రావడంసంతోషంఅని,టీచర్స్‌కు,విద్యార్థులకు మంచి సర్వీసు అందిస్తున్నారని వారిసేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలోఇంచార్జి హెడ్మాస్టర్ రాముడు, సీనియర్ ఉపాధ్యాయుల గోశెట్టి రామమోహన్,ఆవుల శ్రీనివాసులు ముడే సురేంద్రనాయక్,రామ్‌నాయక్,తవ్వాఓబుల్ రెడ్డి, కె ఆనంద్ రావు, కె.పద్మజ, లక్ష్మి నారాయణమ్మ, ధనలక్ష్మి, చౌడేశ్వరి ,రమాదేవి, స్వర్ణలత , బి.మాధవి లత ,భారతి, రాజేంద్ర, స్వర్ణ లక్ష్మి, రవీంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# నూతన మరుగు దొడ్లను ప్రారంభించిన కెనరా బ్యాంక్ ఏజిఎం ఎంఎం అరుణ జ్యోతి






**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** సి.ఎస్.ఆర్. యాక్టివిటీ తాళ్లపాక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన బాలికల మరుగు దొడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కెనరాబ్యాంకుఏ.జీ.ఎం.అరుణ జ్యోతి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఇంతటి గొప్పసహకారాన్నిఅందించినందుకు కెనరా బ్యాంక్ ఏ.జీ.ఎం.శ్రీమతి అరుణ జ్యోతికి మరియు డి.ఎం. రమేష్‌కిసన్మానంచేసి,కెనరా బ్యాంక్ యాజమాన్యం వారికి తాళ్లపాక గ్రామ ప్రజలు పాఠశాల యాజమాన్యం వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డి.యం. రమేష్, సీనియర్‌మేనేజర్‌మెర్సీ,బ్రాంచ్ మేనేజర్ సుబ్బారాయుడు, ప్రముఖ న్యాయవాది తోట ధీరజ్ , బిల్డర్ నాగేశ్వర రాజు మరియు తాళ్లపాక గ్రామ ప్రజలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం తాళ్లపాక కెనరా బ్యాంక్ నందు నూతన ఏటీఎం క్యాష్ డిపాజిట్ మిషన్లను ఏ.జీ.ఎం. శ్రీమతి అరుణ జ్యోతి శాస్త్రోపేతం గా ప్రారంభించారు. ఈ సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.



# కోరం లేక బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా

– రిటర్నింగ్ అధికారి మదనపల్లె డీఎల్డీఓ బి.అమరనాథ్ రెడ్డి వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట మాజీ ఎంపీపీ లక్ష్మినరసమ్మను వైసీపీ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించడంతో ఇంచార్జ్ ఎంపీపీగా వైస్ ఎంపీటీసీ రాధా ప్రదీప్ రెడ్డిని తాత్కాలిక ఎంపిపిగా నియమించారు.బుధవారం ఎంపీపీ ఎన్నిక ఉన్నందున ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో వాయిదా వేసి గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎన్నిక మరొకసారి నిర్వహించగా ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో మరొక్క మారు వాయిదా పడడంతో ఈ విషయం ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరిగిందని ఇంచార్జ్ ఎంపీపీగా ఉన్న రాధా ప్రదీప్ రెడ్డి ఇంచార్జ్ గా కొనసాగుతారని ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి మదనపల్లె డీఎల్డీఓ బి.అమరథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ షకూర్, ఏవో తదితరులు పాల్గొన్నారు.



# వాహన దారులు హెల్మెట్ తప్పనిసరి

ఎస్ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల పరిధి లోని బస్ స్టాండ్ కుడలిని నందు గురువారం ఎస్. ఐ. మల్లికార్జున రెడ్డి. వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు సూచనలు జారీ చేశారు. ద్విచక్ర వాహనదారు హెల్మెట్ తప్పని సరి అన్నారు. అలాగే కారు ప్రయాణం చేసే వారు సీట్ బెల్ట్ వాడాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్ ప్రమాదాల దృశ్య పోలీస్ అధికారులు ఎన్ని సార్లు సూచనలు తెలిపిన వాహనదారు వినియోగంలో లేరనిఅట్టి వారికి చలానాలు వేయడం జరిగింది. ఒకటి లేదా రెండు సార్లు చలనాలు వేస్తే తర్వాత కుడా వాడకపోతే వారి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్,కొండా రెడ్డి, కానిస్టేబుల్ దిలీప్ లు పాల్గొన్నారు.

## అమరావతిలో సాగునీటి సంఘ చైర్మన్లు...

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతి పెరేడ్ గ్రౌండ్ లో గురువారం జరిగిన సాగునీటి సదస్సుకు తంబళ్లపల్లె సాగునీటి కమిటీ చైర్మన్లు తరలి వెళ్లారు. ఈ సదస్సుకు పెద్దేరు ప్రాజెక్ట్ చైర్మన్ కొటాల శివకుమార్, చెరువు సంఘాల వైస్ చైర్మన్ ఆదిరెడ్డి తోపాటు చెరువు సంఘ చైర్మన్లు సదస్సులో తంబళ్లపల్లె లోని పెద్దేరు ప్రాజెక్టు నిధుల లేమితో అభివృద్ధి పనులు జరగలేదని అదేవిధంగా,చెరువుల కాలువల మరమ్మతులు, చెరువు కట్టల బలోపేతం, పూడికతీత, కంపచెట్ల తొలగింపు ఇంకా పలు సమస్యలపై సదస్సులో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు



# రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలి

బద్వేల్ ఎమ్మెల్యే డా.దాసరి సుధ..



**బద్వేల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలి అనిబద్వేల్ ఎమ్మెల్యే డా.దాసరి సుధ కోరారు.కూటమి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం మీద అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు గురువారం వై.యస్.ఆర్.సి పార్టీ తరుపున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే డా.దాసరి సుధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి సాగు,త్రాగు నీరు అందించాలి అనే ఉద్దేశం తో ఆనాడు దివంగత ముఖ్య మంత్రి శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు 11000 క్యూసిక్ లు ఉన్న పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ కెపాసిటీ నీ 44000 వేల క్యూసిక్ లకు పెంచడం జరిగింది అని తెలిపారు.తదనంతరం తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, డిండి ఎత్తిపోతల పథకాలను ప్రారంభించి శ్రీశైలం నుండి అక్రమంగా నీరు తరలిస్తుంటే రాయలసీమ ఏడారిగా మారుతుంది అని భావించి మా నాయకుడు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి 1000 కోట్లు రూపాయలు ఖర్చు చేసి సుమారు 70 శాతం పనులు కూడా పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.కానీ ఇప్పుడు మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిండు అసెంబ్లీ లో మాట్లాడుతూ నేను చంద్రబాబు తో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపేశానని చెప్పడం ఆశ్చర్యం కలిగించి అని తెలిపారు.కావున వెంటనే ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని లేకుంటే చంద్ర బాబు నాయుడు రాయలసీమ ద్రోహిగా మిగిలి పోతారు అని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాంత ప్రజా ప్రజాప్రతినిధి లు,బద్వేల్ నియోజక వర్గ అట్లూరు మండలం పార్టీ అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ రెడ్డి,డి. యల్.డి.ఏ ఛైర్మన్ శ్రీ మాధవ రెడ్డి,నియోజక వర్గ యస్.సి సెల్ అధ్యక్షులు శ్రీ పుల్లయ్య పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తులపై వివక్షతను అంతం చేద్దాం

మెడికల్ అధికారిడాక్టర్ అన్సారి

**చిట్వేలి, మేజర్‌న్యూస్;** కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తులపై వివక్షతను అంతం చేయడమే మన లక్ష్యం అని వారి గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని చిట్వేలి ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్సారీ, వెల్లడించారు. గురువారం, మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో కుష్టి వ్యాధి పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్ విజయ్, వారి సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కుష్టు వ్యాధి చిహ్నాలు మరియు లక్షణాల కోసం స్వయ పరీక్ష నిర్వహించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఈ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించామని తెలియజేశారు. ఆరోగ్యశాఖ జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల



13వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనిఆశాఖకుసంబంధించిన అధికారు లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసి, పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీమల్లికార్జున సిల్క్ శారీస్ వార్షికోత్సవం

– ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీశ్రీశ్రీ దివ్యజ్ఞానానంద గిరిస్వామి – పెద్దఎత్తున పాల్గొన్న తొగటవీర క్షత్రియ ప్రముఖులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం, నీరుగట్టు వారిపల్లి కదిరి రోడ్డులో గల శ్రీమల్లికార్జున సిల్క్ శారీస్ 36వ వార్షికోత్సవ వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు తొగటవీర క్షత్రియుల కులగురువు శ్రీశ్రీశ్రీ దివ్యజ్ఞానానంద గిరిస్వామి హాజరయ్యారు. ముందుగా కుల గురువుకి శ్రీ మల్లికార్జున సిల్క్ శారీస్ యజమా నులు బొమ్మిశెట్టి కృష్ణమూర్తి,బొమ్మిశెట్టి వెంకట రమణమ్మ,జయసాయి ప్రకాష్,విజయ్ కుమార్ తదితరులు ఘనస్వాగతం పలికారు.అనంతరం స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించి అందరికీ ఆశీర్వచనాలు అందజేశారు. అదేవిధంగా ఈ వార్షికోత్సవ వేడుకలకు తొగటవీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజ నేయు లు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,నూతనకాలువ అనూషా రెడ్డి,అన్న మయ్య జిల్లా అధ్యక్షులు భోజనపు వెంకటనారా యణ,తిరుపతిజిల్లాఅధ్యక్షులుమందపల్లి బాబు,



చిత్తూరు జిల్లా అధ్యక్షులు పురం మల్లయ్య, రాయలసీమ అధ్యక్షులు బొమ్మల వెంకటరత్నం, యలహంక కార్పోరేటర్ అమరనాథ్,మోడెం సిద్దప్ప, ఉప్పు రామచంద్ర, కె.వి.నాగరాజు, రామి శెట్టి రత్నమయ్య,చిట్టెం రామచంద్ర, భువనేశ్వరి సత్య,ఎం.చలపతి,బిజెపివెంకటేష్,సిఖ్యాల లక్ష్మీ నారా యణ, బొమ్మిశెట్టి శివ,జ్యోతుల సుబ్బయ్య తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా మదనపల్లి నియోజ కవర్గంతో పాటు వివిధ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన పట్టువస్త్రాలు అందించిన శ్రీ మల్లికార్జున సిల్క్ శారీస్ అందరి మన్ననలు అందు కుందన్నారు. అదేవిధంగా 37వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో మొదటి అంతస్తులో అత్యంత ఆకర్షణీయమైన పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు అందుబాటులోకి తీసుకురావడం శు భసూచకమన్నారు.మున్ముందు వారి వ్యాపారం మరింత దిగ్విజయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం యజమాని బొమ్మిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ మా వ్యాపార అభివృద్ధికి 36 సంవత్సరాలుగా సహాయ,సహకారాలు అం దిస్తున్న కష్టమర్లు,ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.మదనపల్లి చరిత్రలోనే పట్టువస్త్రాల వ్యాపారంలో 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గడించడం ఆనందంగా ఉంద న్నారు. ఇదే స్ఫూర్తితో వినియోగదారులు,ప్రజలకు నాణ్య మైన పట్టువస్త్రాలు అందించడంలో శ్రీ మల్లికార్జున సిల్క్ శారీస్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుం దన్నారు.అదేవిధంగా తమ దుకాణం వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసిన కుల గురువు మరియు తొగటవీర క్షత్రియ బంధుమిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ

– లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం – ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో గురువారం నాడు రాయచోటి టౌన్ వాస్తవ్యులు యతిన్ రెడ్డి రెండవ పుట్టినరోజు సందర్భంగా తండ్రి లయన్ యం.చెన్నకృష్ణ రెడ్డి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులందరికీ పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత లయన్ యం. చెన్నకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు నా కుమారుడు యం. యతిన్ రెడ్డి రెండవ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు నా వంతుగా పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని ,అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడేమరిన్నిసేవాకార్యక్రమాలు చేయడా నికి మా క్లబ్ తరపున కృషి చేస్తామని తెలిపారు . అనంతరం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంటెడ్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులు



చేస్తున్న సేవలను ఆయన అభినందిం చారు. భవి ష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్,డా. కోటేశ్వరి, రాజు, హాస్పిటల్ నర్సులు తదితరులు పాల్గొన్నారు

# వెలుగు సంస్థను సందర్శించిన ఐఏఎఫ్ వింగ్ కమాండర్ రాజేష్ రసాల

– సంస్థకు తనవంతు సాయంగా వంటపాత్రలు వితరణ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థకు గురువారం శాంతారాం హాస్పిటల్ డాక్టర్ పవన్ స్నేహితుడు, రిషీవ్యాలీలో ఉంటున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ రాజేష్ రసాల వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు చిన్నారులను, వృద్ధులను ప్రేమతో పలకరించారు. ఇంతకు ముందు వెలుగు సంస్థకు వంట పాత్రలను అందజేయడం జరిగింది.అదే విధంగా వెలుగు దివ్యాంగులకు కొరకు ట్రంపోలినే,క్రిస్మస్ ట్రీని అందజేసి తమ దాతృత్వాన్ని చాటారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెలుగు చిన్నారులు,వృద్ధులకు తనవంతు సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వెలుగు సంస్థకు తమవంతు చేయూత నందిస్తున్న రాజేష్ ను వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి కొనియాడారు.చిన్నారులు ఎంతో చక్కగా రాజేష్‌అందించినట్రంపోలినేలోఎక్కి ఆడుకున్నారు.



చిన్నారులఆనందాన్నివెలుగు సిబ్బంది తిలకించారు.ఈకార్యక్రమంలోవెలుగుసెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి ,కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారివార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత, వెలుగుసిబ్బంది,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా మహా శివరాత్రి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఈనెల 15 ఆదివారం శివరాత్రి ఉత్సవములను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వీ రమణ , ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి తెలిపారు. గురువారం వారు ఈ విషయమై పాలక మండలి సభ్యులు, అర్చకులతో కలిసి శివరాత్రి ఉత్సవాల బ్రోచర్ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూమహాశివరాత్రిఉత్సవములలో భాగంగా తెల్లవారుజామున 03గంటలకు స్వామివారి సుప్రభాతసేవతోప్రారంభమైస్వామివారికి మహాన్యాసపూర్వకఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి విశేషకుంకుమార్చనలు,6గంటలకు రుద్ర హోమం, 10 గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణం,



మధ్యాహ్నం 1 గంటకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు భరతనాట్యం, 7 గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవమ, 9 గంటలకు కోలాటం, 10 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగోద్భవ సమయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయని వివరించారు. కావున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.

# మిల్లర్ల యజమానులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



రైస్ మిల్లర్లను తనిఖీ చేసిన జిల్లా మార్కెటింగ్ ఎడి త్యాగరాజు

**గాలివీడు,మేజర్‌న్యూస్;** మండలంలోని వివిధ రకాల రైస్, నూనె గింజల మిల్లర్ల యజమానులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మార్కెటింగ్ అధికారి ఏడి త్యాగరాజు హెచ్చరించారు.ఆయన గురువారం మండలంలోని రైస్, నూనె గింజల మిల్లర్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లర్ల యజమానులతో మాట్లాడుతూ ప్రతినెల అమ్మకం ,కొనుగోలుకు సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు మార్కెటింగ్ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. సంవత్సర కాలంలో జరిగిన లావాదేవీలకు సంబంధించి మార్కెట్ చెస్సును చెల్లించాలని లేనియెడల మార్కెట్ సరుకు విలువ ఆధారంగా చెస్సును తామే విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైతే లావాదేవీలకు సంబంధించి చెస్ చెల్లించకుండా ఉంటారో వారికి ఒకటి నుండి నాలుగు రెట్లు అపరాధ రుసుము జరిమానా విధించడం జరుగుతుందని తదనంతరం మార్కెట్ చట్ట నిబంధన మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చెస్సు చెల్లించని మిల్లర్ల యజమానులకు నోటీసులు అందజేశామని 7 రోజులలో తగిన ఆధారాలతో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కార్యదర్శి రమణమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.వీ యూనివర్శిటీ "రైసింగ్ స్టార్2026" మెరిటోరియస్ అవార్డులు సాధించిన సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**పీలేరు మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ కల్చరల్‌అఫైర్స్‌విభాగం ఆధ్వర్యంలో 04.02. 2026వ తేదీ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన "రైసింగ్ స్టార్2026" మెరిటోరియస్ అవార్డుల కార్యక్రమంలో, పీలేరు పట్టణానికి చెందిన సి.ఎన్.ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరచి విశ్వవిద్యాలయ స్థాయి అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొ. టి. నరసింగా రావు, రెక్టర్ ప్రొ. సి.హెచ్. అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొ. యమ్. భూపతి నాయుడు, డీన్, సి.డి.సి ప్రొ. చంద్రాయుడు, స్టూడెంట్ వెల్ఫేర్ & కల్చరల్ వెల్ఫేర్ అధికారి బి.వి. మురళీ, కోఆర్డినేటర్ డా. పి. వివేక్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానంచేశారు.అవార్డులుఅందుకున్న విద్యార్థులు ఫర్జానాబీఎస్సీ(బోటనీ)భానుప్రియబి.కామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్)సాయి దీక్షిత బి.సి.ఎ పూజిత



బి.బి.ఎవిశ్వవిద్యాలయ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి ఈ మెరిటోరియస్ అవార్డులను అందుకోవడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి హాజరై విద్యార్థులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. లావణ్యఅధ్యాపక బృందం అవార్డు గ్రహీతలనుఅభినందిస్తూ,వారి విజయం క్రమశిక్షణ,కష్టపడిచదవడం మరియు అధ్యాపకుల మార్గదర్శకత్వంఫలితమనిపేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థులఈ విజయం పీలేరు ప్రాంతవిద్యావర్గాల్లోఆనందోత్సాహాలను కలిగించింది.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గడువు లోపు పూర్తి చేయాలి : ఇంటి పన్ను ఆన్లైన్ ద్వారానే చెల్లించాలి

**పుల్లంపేట మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయాన్ని స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డ్ అధికారి జి.వి. నారాయణ రెడ్డి సందర్శించి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర, సిటిజన్ ఈ-కేవైసీ, ఇంటి పన్ను వసూళ్లు వంటి అంశాలపై అధికారులకుమార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఈనెల 10వ తేదీలోగా సచివాలయ సిబ్బంది పూర్తి చేయాలని ఆదేశించారు అలాగే అక్షరాంధ్ర వాలంటరీ రిజిస్ట్రేషన్, సిటిజన్ ఈ-కేవైసీ ప్రక్రియలను



వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పుల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలోని జెండామాను వీధి లో సర్వే పనులను తనిఖీ చేసి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేసి, వారి సమస్యలను తెలుసుకున్నారు.అదేవిధంగా ఇంటి పన్ను వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నగదు రూపంలో ఎవరికి చెల్లించకుండా ఆన్లైన్ లేదా ఫోన్‌పే ద్వారా మాత్రమే ఇంటి పన్ను చెల్లించాలని స్పష్టం చేశారు. ఆన్లైన్ ద్వారా చెల్లించిన వారికిరసీదులు కూడా ఆన్లైన్ ద్వారానే లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అధికారి సమక్షంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఇంటి పన్ను వసూళ్లపై ప్రజలకు పత్రికలు మరియు మీడియా ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా విస్తృత ప్రచారం చేయాల కోరారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీధర్ రెడ్డి, మండల స్వర్ణ గ్రామ అధికారి లక్ష్మిపతి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 2026 ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

– ఉషా కిరణ్ విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి



**కడప మేజర్‌న్యూస్ :** 2026వ సంవత్సరం ప్రత్యేక సంచిక పుస్తకాన్ని వేంపల్లి పట్టణంలోని ఉషా కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉషా కిరణ్ విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి చేతుల మీదుగా గురువారం నాడు ఆర్ ఎస్ యు ప్రత్యేక సంచిక ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ 2026వ సంవత్సరం సందర్భంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సంచిక పుస్తకం రూపొందించడం జరిగిందని. ఈ పుస్తకంలో నేడు జరుగుతున్న విద్యా వ్యవస్థ పైన క్లుప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం. విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలోనే ఈ ప్రత్యేక సంచిక పుస్తకం రూపొందించడం చేయడం జరిగిందని వారన్నారు. అంతేకాకుండాఈ ప్రత్యేక సంక్షేకలో 2025 వ సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా చేసినఆందోళనలకుసంబంధించి దృశ్యాలు పొందుపరిచామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపడం నేరం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వన్ టౌన్ సిఐ కొండారెడ్డి తెలిపారు. గురువారం వన్ టౌన్ పరిధిలో వాహనాలతనిఖీనిమిత్తం మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్ అబ్బాయిలను వారి యొక్క మోటార్ సైకిల్ లను స్టేషన్లో ఉంచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్స్ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనం నడపడంవల్ల మనతోపాటు ఎదుటి వ్యక్తులకు సైతం హాని కలుగుతుందని వివరించారు. కావున తల్లిదండ్రులు మైనర్స్ కు వాహనాలు ఇవ్వరాదని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో వన్ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై ఐవిఆర్ అవార్డు..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో పారిశుద్ధ్యం కార్యక్రమాల నిర్వహణ తో పాటు ఐవిఆర్ అవగాహనలో మండలానికి అవార్డు లభించింది.ఈ విషయమై జిల్లా కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ వి ఆర్ కృష్ణ తేజ చేతుల మీదుగా తంబళ్లపల్లె డిప్యూటీ ఎంపీడీవోవెంకటేశ్వరప్రసాద్ అవార్డు అందుకున్నారు. తంబళ్లపల్లెకు అవార్డు రావడానికి స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి స్ఫూర్తితో ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు,డిప్యూటీ ఎంపీడీవోలు వెంకటేశ్వర ప్రసాద్, మారుతీ కుమార్, ఏఈఈ వినోద్‌కుమార్,రమణ,సుజాత, ఏపిఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప మండలస్థాయి అధికారుల ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది కృషి ఫలితమే. అవార్డు రావడం పై స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ అవార్డురావడంహర్షనీయమనిభవిష్యత్తులోప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం స్వచ్ఛ-ఆంధ్ర, స్వచ్ఛ- దివస్ కార్యక్రమాలతో పారిశుద్ధ్యం మెరుగు, తడి, పొడి చెత్తతో ఎరువు తయారీ, ప్లాస్టిక్ నివారణకు సమిష్టి కృషి చేయాలని కోరారు.



# నైతిక విలువలతో కూడిన విద్య భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుంది

■ సిఐ విశ్వనాథ్ రెడ్డి ■ మానవతా ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలు పై అవగాహన కార్యక్రమం..



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** నైతిక విలువలతో కూడిన విద్య భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని సీఐ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. గురువారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా సీఐ విశ్వనాథరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, మానవత కమిటీ డైరెక్టర్, రాటాల గోపి, కడప నగర కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణను పాటిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.చెడువ్యసనాలకుకాకుండా మంచి లక్ష్యం తోచదవాలనిఅన్నారు.తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవ వేదంతో ఉండాలన్నారు. పాఠశాలలో 10వ తరగతి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు విద్యార్థినికి మంచి ప్రతిభ కలిగిన పేద విద్యార్థినికి ఆర్థిక ప్రోత్సాహాలతో పాటు షీల్డ్ ను ప్రశంస పత్రాన్ని మానవతా ఆధ్వ ర్యంలో అందజేశారు.కార్యక్రమంలో మాన వత ఎర్రగుంట్ల శాఖ చైర్మన్ డి రఘురామిరెడ్డి, అధ్యక్షకార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి,రాఘవరెడ్డి, డైరెక్టర్లు మేడ రమేష్ బాబు, గంగాధర్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, సాంబ శివరెడ్డి ,కడప నగర కార్యదర్శి వెంకట సుబ్బయ్య, లతోపాటుఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

# నిద్రావస్థలో సచివాలయాలు , సిబ్బంది



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలో ప్రతి నిత్యం సచివాలయాల్లో ప్రజలకు సంబంధించిన సర్టిఫికెట్ల కోసం, అప్డేట్ల కోసం సచివాలయాలకు వెళితే సచివాలయ సిబ్బంది మాకు సర్వేలు ఉన్నాయి. సర్వర్ పని చేయడం లేదు. ఇలా ఏదో ఒకటి సాకుతో చెబుతూ తమ కుర్చీల మీద కూర్చొని సెల్ ఫోన్లుచూసుకుంటూసచివాలయసిబ్బంది టైంపాస్ చేస్తున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణి రావులు పేర్కొన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సౌకర్యమంతమైన పరిపాలన ఇవ్వాలని ప్రభుత్వాలు చెప్తుంటేసచివాలయ సిబ్బంది మాత్రం మాకేంటి అనే విధంగా ఉన్నారన్నారు. ఉన్నతాధికారులు కూడావారిపైన చర్యలుతీసుకోవడం లేదన్నారు. సచివాలయంలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిసచివాలయ బిల్డింగ్స్అన్నిసౌకర్యాలతోకట్టినకూడా సిబ్బంది మాత్రం పనిచేయుటకుఅలసత్వంచూపిస్తున్నారన్నారు.కాబట్టితక్షణమే కలెక్టర్ స్పందించి సచివాలయం సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు



# దేవగుడి భూపేష్ రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుని ప్రమాణ స్వీకారం విజయవంతం చేద్దాం

టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మిద్దె మురళి



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఏడవ తేది శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని సున్నం బట్టీల సమీపంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో అత్యంత వైభవంగా జిల్లా అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం జరగనుంది ఈ సందర్భంగాతొండూరు మండలం మదూరు గ్రామం తన నివాసం వద్దమిద్దె మురళి మాట్లాడుతూ చదిపిరాళ్ల రాజకీయ వారసుడిగా 2021 సంవత్సరంలో జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటూ ప్రతి పేదవారి వారి సమస్యలు తీరుస్తూ అండగాఉంటూ రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగి కడప ఎంపీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది అయినా కూడ ఎక్కడ జంకకుండా పేదవారి సమస్యలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ యువతి యువకులకు ఉపాధి చూపిస్తూ మరియు అభివృద్ధి చేస్తూ ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు లో అందరినీ కలుపుకొని విజయవంతం చేస్తూ ఉన్నారు పార్టీ గుర్తించి కడప జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జిల్లాలో టీడీపీకి దిశా నిర్దేశం చేసే రాజకీయ ఘట్టంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి కడపలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయంలో ఆవరణలో భూపేష్ రెడ్డి తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులంతా కూడా అదే రోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు కావున టిడిపి కుటుంబ సభ్యులు టిడిపి అభిమానులు దేవగుడి కుటుంబ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని వారన్నారు

# విద్యుత్ సరఫరా నిలిపివేత

– ఏఇ సుబ్బరాయుడు

**వేంపల్లె మేజర్ న్యూస్:** రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం స్థానిక నాలుగు రోడ్ల కూడలి ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఇ సుబ్బరాయుడు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నాం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. గాంధీరోడ్డులోని జీఎం కాంప్లెక్స్, డా.రంగయ్య, జడ్పీ హైస్కూల్, పాత జీపుల స్టాండ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బాధితులకు భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యం


రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్;** కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న వారే ప్రత్యక్ష దైవం అని,మంచి పని చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ని సహాయం పొందిన ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ₹8,80,789 గల 13 చెక్కులను లబ్ధిదారులకు చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాటాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని,వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్నా వెంటనే సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అధే విధంగా అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతోఉపశమనాన్నిస్తుందనిచమర్తితెలియ జేశారు. అంతకుముందు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న వెంటనే ఆర్థిక చేయూత అందించిన, ముఖ్యమంత్రి చంద్రబాబు కి,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,మన్నూరు సొసైటీ చైర్మన్ ముల్లగూరిసుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ మండల అధ్యక్షులుబాపనయ్యనాయుడు,కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేవూరి నరసింహ,సొసైటీ డైరెక్టర్ బండారురెడ్డి శేఖర్ గౌడ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్ఎస్‌పి డ్యాం చైర్మన్ ఈగ రమణారెడ్డిని సన్మానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..

**బద్వేల్ మేజర్ న్యూస్ :** నేడు అమరావతిలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు నిర్వహించనున్న "సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి" బద్వేల్ నియోజకవర్గం నుండి ఎల్ ఎఫ్ సి డ్యాం చైర్మన్ ఈగ రమణ రెడ్డి నియోజకవర్గస్థాయిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు మరియు రైతు నాయకులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్ననారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బద్వేల్ నియోజకవర్గం లోని ఎల్ ఎస్ పి డాం చైర్మన్ పార్టీ ఆదేశాల మేరకు రైతుల సమస్యల పరిష్కారం కొరకు తన సొంత నిధులతో చెరువుల మరమ్మతులు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందిస్తూ నేటి సంఘం సభ్యులసమీక్ష సమావేశంలోకూటమి నాయకులు నీటి సంఘం సభ్యుల సంఘాల చైర్మన్లు పనితీరును ప్రశంసిస్తూ వారిని స్టేజిపై ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ కష్టపడిన కార్య కర్తలను గుర్తించి తమకు ఉన్నతమైన స్థానం కల్పించిన బద్వేల్ నియోజక వర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రైతులు మధ్యలో నియోజకవర్గంలో పడుతున్న కష్టాలను శ్రీ నారా చంద్రబాబు నాయుడు వివరించాలని ఈ సందర్భంగా తెలిపారు. నేను చేసిన పనితీరుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమిలాయకుడు సన్మానించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టాలి

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి



**రాజంపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టాలని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి కోరారు. రాజంపేట మండలం లోని కొత్త బోయినపల్లి పి.యం.శ్రీ ఎస్. జె.ఎస్.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి తనిఖీ చేసినారు.ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఆహారం తిని బాగుందని సంతృప్తి వ్యక్తం చేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్టి లోబడి ఐసిడిఎస్, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, చౌక దుకాణాలు, బాల బాలికలవసతి గృహాలు, పీఎం మాతృ వందన యోజన కింద ఇచ్చే పథకాలను మేము పర్యవేక్షిస్తామన్నారు. పిల్లలకు మంచి ఆహారం పెడితేనే వాళ్ళు బాగా చదువుకుంటారన్నారు.అదే మా ముఖ్య ఉద్దేశం,లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలన్నారు.ఏమైనా ఫిర్యాదులు ఉంటే 9490551117 మా వాట్సాప్ నెంబర్‌కు చేయవచ్చునని తెలిపారు.కాగా ఈ తనిఖీల్లో మండల విద్యాశాఖ అధికారులు రఘు నాథరాజు, సుబ్బరాయుడు పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయుడు మొలక ఓబులేసు తదితరులు పాల్గొని వివరించారు



# యువశక్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలి

– ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాల నాయకుల ఆకాంక్ష – ఘనంగా ఫౌండేషన్ అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ జన్మదిన వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ జన్మదిన వేడుకలు సేవాకార్యక్రమాల నడుమ ఆదర్శంగా జరిగాయి.గురువారం యువశక్తి ఫౌండేషన్ బృందం సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడంతో పాటు,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా పేదలకు అన్నదానం చేశారు.యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కలిచెట్ల రెడ్డి గణేష్ పుట్టినరోజు ఆడంబరాలకు దూరంగా ,కేక్ కటింగ్ చేసి,సేవా కార్యక్రమాలతో నిర్వహించబడ్డాయి.సమాజ సేవయే పరమావధిగా భావించే ఫౌండేషన్ అధ్యక్షులు గణేష్,తన పుట్టిన రోజున సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఇది వరకు కూడ ఫౌండేషన్ ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించడం,చదువుకోవాలనే ఆసక్తి ఉండి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఫౌండేషన్ తరపున అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేశారు.అనాథ మృత దేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం వంటి మానవీయ కార్యక్రమాలతో పాటు,అనాథశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టి యువ శక్తి ఫౌండేషన్ ప్రజల మన్నన్నలుఅందుకోంది.గ్రామీణ,పట్టణశివారు ప్రాంతాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి,వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలిచెట్ల రెడ్డి గణేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవలో యువత పాత్రను చాటి చెప్పామన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్సభ్యులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో రెడ్డి గణేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, తంబళ్లపల్లి,పీలేరు,పుంగనూరు నియోజకవర్గాల్లో యువ శక్తి ఫౌండేషన్ విభాగం తమ అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు.ఈకార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలనాయకులు,పలు పార్టీల నాయకులు హాజరయ్యారు

## హజ్ యాత్రికుల మౌలిక సదుపాయాల కల్పనకై ప్రత్యేక సమావేశం

– హాజరైన హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** విజయవాడలో హజ్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల మౌళిక సదుపాయాల కల్పన కోసం కార్యక్రమం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి జనాబ్ ఎన్.ఎం.డి ఫారుక్ ఆధ్వర్యంలో రాష్ట్ర హజ్ కమిటీ ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి హజ్ కమిటీ డైరెక్టర్ మరియు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ పాల్గొని,కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించడంతో పాటు హజ్ యాత్రికులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు,సహకారంపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజీ హాసన్ బాషా చైర్మన్,రాష్ట్ర హజ్ కమిటీ,హాజీ ఫారూక్ షుబ్లీ చైర్మన్ ఉర్దూ అకాడమీతోపాటు హజ్ కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అందరి సమిష్టి కృషితో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా సాగింది.మైనార్టీ వర్గాల సంక్షేమం,హజ్ యాత్రికుల సౌకర్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు పునరుద్ఘాటించారు.

## అమరావతిలో సాగునీటి సంఘం సమావేశంలో పాల్గొన్న ఈగ రమణ రెడ్డి



**బద్వేల్ మేజర్న్యూస్ :** నేడు అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు నిర్వహించనున్న "సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి" బద్వేల్ నియోజక వర్గం నుండి ఎల్ ఎఫ్ సి డ్యాం చైర్మన్ రెడ్డి నియోజకవర్గస్థాయిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు మరియు రైతు నాయకులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్న. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ రితేష్ స్వయంగా హాజరై, జెండా ఊపి రైతు నాయకుల బస్సును ప్రారంభించారన్నారు.గత 18 నెలల్లోనే కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాలను పునరుద్ధరించి, 60,000 మంది రైతులకు భాగస్వామ్యం కల్పించింది. రూ. 878 కోట్లతో కాల్వల నిర్వహణపనులుచేపట్టి, కాల్వల చివరి భూములకు సైతం నీటి భద్రత కల్పించడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి, ఏపీని కరువు రహిత రాష్ట్రం గా మార్చే దిశగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆదేవిధంగా బద్వేల్ నియోజకవర్గ రైతాంగం తరపున పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసిబద్వేల్ నియోజకవర్గశీ రైతులు నీటి ఆధారిత పై జీవనం సాగిస్తున్నారని వారుపడుతున్న కష్టాలపై క్లుప్తంగా వివరించారు ఆయన స్పందిస్తూ త్వరలో మీ సమస్యలన్నీ పరిష్కరించేందుకు తీవ్ర కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



## క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తాం..

స్పెషల్ ఆఫీసర్ అమరనాథ్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉన్న సమస్యలను అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించడమే పరమావధిగా భావించాలని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి సూచించారు. గురువారం ఆయనమండలంలోని సమస్యలపై ఆరా తీశారు. సచివాలయాల పరిధిలోని అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించి మారుమూల గ్రామాలలోని ప్రజల మన్ననలు పొందాలన్నారు. అధికారులు తమ విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించరాదని సమస్యలపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి అధికారులు తెచ్చుకోరాదని సూచించారు. వేసవి దృశ్య గ్రామాలలో తాగునీటి సమస్యకు మొదటి ప్రాధాన్యతఇచ్చేలా కార్యదర్శులకు సూచనలు ఇవ్వాలని ఏవో థామస్ రాజాకు సూచనలు ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. ఆయనతో ఏవో థామస్రాజా,టిడిపి నాయకుడు కాలా నారాయణ, జనసేన నరసింహులు, మాజీ సర్పంచ్ సుధాకర్, సలాది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నందలూరు మేజర్ న్యూస్:రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్. ప్రతాప్ రెడ్డి నందలూరు మండల లో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందలూరు రేషన్ షాపు బి సి. గురుకుల పాఠశాల హాస్టల్ లను తనిఖీ చేయడం జరిగింది. ఆయన వెంట మండల డిప్యూటీ తహశీల్దార్ మోహన్ కృష్ణ, రెవెన్యూ అధికారి శుశిల్ కుమార్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి రవి , బి.సీ. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ రెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

## వేరుశనగ విత్తన కాయలకురైతు సేవ కేంద్రాల్లో 100% రాయితీకి పంపిణీ విచారణ

**పీలేరు మేజర్న్యూస్ :** రబీ సీజన్ 2025-26 సంవత్సరంలో పీలేరు మండలం రైతు సేవ కేంద్రాల్లో 100% రాయితీకి పంపిణీ చేసిన వేరుశనగ విత్తన కాయలకు సంబంధించిన విచారణలో భాగంగా అన్నమయ్య జిల్లా వ్యవసాయకార్యాలయం మదనపల్లి నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు మజీద్ అహ్మద్ పీలేరులోని అగ్రహారం ఎల్లలవారిపల్లి, బోడుమల్లె వారి పల్లి హరిజనవాడ , గూడరేవుపల్లి హరిజన గ్రామాల్లో పర్యటించారు. ఇందులో భాగంగా రైతులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులకు అందజేసిన సబ్సిడీ విత్తనకాయలకుసంబంధించినవివరాలను రైతులకు తెలియజేసి అభ్యంతరాలు తెలియజేయమన్నారు. రైతులు విత్తనాన్ని సద్వినియోగం చేసుకొని తరువాత రైతులు విత్తనాన్ని సద్వినియోగం చేసుకొని తర్వాత సీజన్లలో విత్తనం కొరకు టిసిజిఎస్1694ఉపయోగించుకోవాలని కొత్తరకంవిత్తనం అధిక దిగుబడినిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఓ. రమాదేవి ఏ.ఈ.ఓ నజీర్ రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు




## బండ్ల వీధి పరిస్థితిని పరిశీలించిన కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి

**పీలేరు మేజర్న్యూస్ :** పీలేరు ఎల్ బిఎస్ రోడ్లోని జూనియర్ కళాశాలకు తూర్పు భాగంలో అజంతా టాకీస్ వీధికి పడమర భాగంలో ఉన్న బండ వీధి చాలా అద్వాన పరిస్థితిలో ఉన్నది. ఈ వీధిలో రోడ్డు నిర్మించి సుమారు 50 సంవత్సరాలు కావస్తున్నది. అప్పటి నుండి ఇప్పటివరకు ఈ వీధి బాగోగులను వార్డు సభ్యుడు గాని సర్పంచ్ గాని పట్టించుకోలేదు. ఈ వీధిలో సుమారు 100 ఇండ్లు ఉన్నాయి. మురికి నీటి పోవుటకు కాలువలు ఏర్పాటు చేశారు. రోడ్డు అంత యు మట్టి రోడ్డుగా మారినది. వీధిలో కొంతమంది రోడ్డు నిర్మాణం చేయాలని పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి వినతి పత్రాన్ని ఇచ్చారు. స్పందించిన ఆయన కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో నేటి ఉదయం వచ్చి తనిఖీ చేసి వీలైనంత త్వరలో పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చి వెళ్లారు.




## యమసాని సుబ్బారెడ్డి కర్మ క్రియలకు హాజరై నివాళులర్పించిన సర్పంచ్ నాయని హరికృష్ణ రెడ్డి



**రైల్వే కోడూరు మేజర్న్యూస్ :** వెంకటరెడ్డి పల్లి గ్రామానికి చెందిన యమసాని శివకుమార్రెడ్డి తండ్రి గారైనకీర్తిశేషులుయమసాని సుబ్బా రెడ్డి కర్మ క్రియలకు హాజరై ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారికుటుంబానికి మనో ధైర్యం చెప్పినకోడూరుపట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య,ఎన్ .హరికృష్ణ రెడ్డి సర్పంచ్ సీపీ మహిళానాయకురాలు వడ్డీ అన్నపూర్ణమ్మ, సునీల్ ,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీసంయుక్త కార్యదర్శి నందా బాలసుబ్రమణ్యం ,రమణ మొదలగువారు.

# పిఆర్సి కమిటీ నియమించాలి : యుటిఎఫ్ డిమాండ్



**కడప సిటీ మేజర్‌న్యూస్** : పిఆర్సి కమీషన్ నియమించి 29 శాతం మధ్యంతర భృతిని వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం సాయంత్రం కడప ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్ట్ కార్డు క్యాంపెయిన్ ద్వారా ముఖ్యమంత్రి ఆర్థిక సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాలను పంపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమం జరిగిందని రెండో విడతగా పోస్టు కార్డుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు.12వ పిఆర్సీ గడువు ముగిసి రెండున్నరేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. పి ఆర్ సి కమిషన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. గత 11వ పిఆర్సీని సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి,పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 30 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్లో ఉండగా, దీపావళి కానుకగా ఒక్క డీఏను మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవని, 2024 జూన్ తర్వాత పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యుటీ, లీవ్ ఎన్ క్యాష్మెంట్ల చెల్లింపులు సైతం లేవన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు లాంటి విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలనే కేంద్ర ప్రభుత్వ మెమో 57 సైతం అమలుకు నోచుకోక, సంవత్సరాల తరబడి వివరాల సమాచార సేకరణలోనే కొనసాగుతున్నదని ఆరోపించారు. ప్యాకేజీ రేట్లుపెంచని కారణంగా ఉద్యోగులకు ఇచ్చినహెల్త్‌కార్డులపై వైద్యం అందించడా నికి నెట్వర్క్ ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయని, నగదు చెల్లించి వైద్యం పొందిన మెడికల్ బిల్లులు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆమోదం పొందినప్పటికీ వాటి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కమిటీ నియమించినా ఎలాంటిపురోగతి లేదని పేర్కొన్నారు.ఈసమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించా లని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించని పక్షంలో ఫిబ్రవరి 17వ తేదీ వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ" కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ,ఎస్.ఎజాస్అహ్మద్, జి.గోపినాథ్, సుబ్బారావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి కృష్ణారెడ్డి ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బాబు, జి.సమీర్ భాష, బి.ప్రకాశ్ బాబు, ఎస్ రవూఫ్ బాషా, ఎస్.శివ శంకర్ రెడ్డి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాంజలిలో ప్రతి పాఠశాల నమోదు తప్పనిసరి...

మండల విద్యాశాఖ అధికారి

**పీలేరు మేజర్‌న్యూస్** : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమంలో ప్రతి పాఠశాల తప్పనిసరిగా నమోదు కావాలని పీలేరు మండల విద్యాశాఖ అధికారి వై లోకేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం పీలేరు జిల్లాపరిషత్తు బాలికోన్నత పాఠశాల( అయ్యప్పరెడ్డికాలనీ)లోమండలవిద్యాశాఖ అధికారిణి బి పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన విద్యాంజలి పై మండల స్థాయి పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు ఒకరోజు శిక్షణలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల మొత్తం72 మంది ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్లు మరియు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వై లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు అవసరమైన వందకు పైగా సేవలను విద్యాంజలి వెబ్‌సైట్‌లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయడం ద్వారా దేశంలోని ప్రముఖ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల అవసరాలను తీర్చే అవకాశం ఉందన్నారు. అందు వల్ల ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యాంజలి పోర్టల్‌లో క్రమం తప్పకుండా తమ అవసరాలను నమోదు చేయడంఅలవాటుగామార్చుకోవాలని సూచించారు.స్వచ్ఛంద సంస్థలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని, విద్యాంజలి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించడం వల్ల కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి వారికి మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమ సేవలను విద్యాంజలి ద్వారా నమోదు చేయాలని పిలుపునిచ్చారు. విద్యాంజలి పూర్తిగా స్వచ్ఛందంగా పాఠశాల అభివృద్ధికికేంద్రప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమని, తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె ఉప విద్యాశాఖాధికారి లోకేశ్వర రెడ్డి, అన్నమయ్య జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ గంగాధరం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ రాణి, రెడ్డప్ప, సురేంద్ర నాగరత్నమ్మ, పార్వతమ్మ రేణుక జైపాల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి రెడ్డప్ప రెడ్డి, రిసోర్స్ పర్సన్ లు ఎస్ వేణుగోపాల్ సి ఆర్ పి జే మురళీధర్ రాజు అశోక్ మాధవి శ్వేత స్వచ్ఛంద సంస్థల అధినేతలు రాజమ్మ యోగా లక్ష్మి, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీరాములు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె

– కనీస వేతనం 26 వేలకై పోరాడాలని సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు



**గాలివీడు, మేజర్‌న్యూస్;** మోడీ ప్రభుత్వం కార్మికుల్ని బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు నవంబర్ 21వ తేదీ నుండి అమలులోకి తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎంరామానుజులుపేర్కొన్నారు.గురువారం స్థానిక మండల కేంద్రంలో ఫిబ్రవరి 12నతలపెట్టినసార్వత్రికసమ్మెకు సంబంధించి స్థానిక సిఐటియు నాయకులతో సమావేశాన్ని నిర్వహించారుఈ సందర్భంగా సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రామాంజులు మాట్లాడుతూ ఇప్పటివరకు హక్కుగా కార్మికుల పొందే సౌకర్యాలు నవంబర్ 21వ తేదీ నుండి యాజమానుల దాతృత్వంపై ఆధారపడేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి కార్పొరేట్ ప్రభుత్వం తెచ్చిన లేబరుకోడ్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన ఎంపీలు పార్లమెంటులో ఆమోదం తెలిపిన విషయాన్ని కార్మికులకు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మికుల కొనుగోలు శక్తి పడిపోయి, మార్కెట్లు మరింత కుదేలవుతాయని, అలా కాకుండా ఉండాలంటేకార్మికులు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని విజ్ఞప్తి చేసారు. సంఘంలో ఉన్నా లేకపోయినా ప్రతీ కార్మికుడు, కార్మికరాలు ఫిబ్రవరి 12వ తేదీన పని బంద్ చేసి మండల, కేంద్రం లో జరిగే ర్యాలీ బహిరంగ సభలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు సమ్మె చేయకపోతే, మరెప్పటికీ సమ్మె చేయనివ్వరని, ఇది చావో రేవో తేల్చుకోవాల్సినపరిస్థితినికార్మికులకు మోడీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మండల నాయకులు భాస్కర్ అంగన్వాడీ నాయకులు ఇరగమ్మ, రమణమ్మ వెంకట రత్నమ్మ, నాగేశ్వరి,శ్రీలక్ష్మి సాజిదా కుమారివిద్యుత్ నాయకులు ఈశ్వరయ్య యానిమేటర్ల సంఘం నాయకులు ఉత్తప్ప రామాంజులమ్మ రాణి చంద్రకళ రెడ్డెయ్య సుబ్బారాయుడు రమణారెడ్డి వ్యవసాయ రంఘంనాయకులురమణ రామాంజులు నాగులయ్య పాల్గొన్నారు.

# 10న కడపలో ఆశీర్వాద పండుగ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగర శివారులోని తెలుగు గంగ దగ్గర ఉన్న సి.ఎస్.ఆర్‌నగర్‌లోని జీసస్ గాస్పుల్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోఈ నెల 10 తేదీ మంగళవారం సాయంత్రం 6గంటల నుంచి రాత్రి గంటల వరకు "ఆశీర్వాద పండుగ" అనే ఆధ్యాత్మిక కార్యక్రమం ఉంటుందని ఆ చర్చి సంఘుస్తురాలు ఎం.ఎస్తేరు రాణి గురువారం తెలిపారు. ఇందులో ముఖ్య ప్రసంగీకులు గా కడప నగరానికి చెందిన ఎం. బెంజిమెన్‌దేవునివాక్యోపదేశంఅందిస్తారన్నారని చెప్పారు.సింగర్స్ ఆర్.శ్రీధర్, సుబ్బారాయుడు,నవమణిలుక్రైస్తవభక్తిగీతాలను ఆలపిస్తారని చెప్పారు.కావున క్రైస్తవ విశ్వాసులందరూ పాల్గొని దైవ సందేశాన్ని తెలుసుకోవాలని కోరారు. అనంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు

# గోడౌన్ అందుబాటులో కలదు అద్దె ప్రాతిపదికన వినియోగించుకోవచ్చు



**సంబేపల్లి మేజర్‌న్యూస్** : సంబేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ మోటకట్ల గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కన అందుబాటులో కలదని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వంగిమల్ల శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ గోడౌన్ నందు రైతులు పండించిన వరి, ధాన్యాలు, పప్పులు తదితర వ్యవసాయ ఉత్పత్తు లను సురక్షితంగా నిల్వ ఉంచుకోవచ్చు అన్నారు. అవసరాన్ని బట్టి ప్రైవేట్‌వ్యక్తులుకూడాఅద్దెప్రాతిపదికన ఈ గోడౌన్‌ను వినియోగించుకోవచ్చని తెలియజేశారు.గోడౌన్ వినియోగానికి సంబంధించిన అద్దె వివరాలు, నిబంధనలు ఇతర సమాచారం కోసం సంబంధిత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వంగిమళ్ళ శివ ప్రసాద్ రెడ్డి ని, ముఖ్య కార్య నిర్వహణ అధికారి సాబ్జాన్ సంప్రదించవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఫిబ్రవరి 8న మదనపల్లెలో సిఎంపి ప్రథమ రాష్ట్ర మహాసభలు

జయప్రదం చేయాలని రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ (సీఎంపి) రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 8వ తేదీ (ఆదివారం) అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వెనుక ఉన్న దేశాయ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న ప్రథమ మహాసభల కరపత్రాలను గురువారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు.సమాన పనికి, సమాన వేతనం ఇవ్వకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు.పోరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ ప్రథమ మహాసభలకు పార్టీ కార్యకర్తలు,ప్రజలు మరియు మేధావులు ఈ మహాసభకు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే పార్టీ పోరాటాలకు ఆర్థికంగా సహకరించాలని నాయకులు కోరారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తెదేపా నాయకులు



**నందలూరు మేజర్‌న్యూస్:** గురువారం నందలూరులో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 6,75,776 గల 12 చెక్కులను తెదేపా నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న వారే ప్రత్యక్ష దైవం అని,మంచి పని చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ని చమర్తి జగన్ మోహన్ రాజుని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎద్దుల సాగర్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సుబ్బరాయుడు, పల్లె సుబ్రమణ్యం, గంట వాసు దేవయ్యా,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, నందలూరు సర్పంచ్ రాము, మైనార్టీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహబూబ్ భాష, టిడిపి నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, నాయకులు చామంతి పెంచలయ్య మున్నూరు భాష, గంగనపల్లి శ్రీనివాసులు, రాము యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు

## నేడు గుడిపాడు, చల్లబసాయపల్లె గ్రామాలలో యూరియా పంపిణీ

– వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని గుడిపాడు చల్లబసాయపల్లె గ్రామాల పరిధిలోని రైతులకు యూరియా పంపిణీ చేస్తు న్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాద్ రెడ్డి ఒక ప్రకటనలో గురు వారం పేర్కొన్నారు. ఏఓ అమరనాథరెడ్డి మాట్లాడుతూ నేడు శుక్రవారం గుడిపాడు రైతు సేవకేంద్రం వద్ద గుడిపాడు, కటిక పల్లె గ్రామాల రైతు లకు, చల్లబ సాయ పల్లె రైతుసేవా కేంద్రంవద్ద చల్లబసాయిపల్లె, మనేరంపల్లె గ్రామంలోని రైతులకుయూరియా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావునకావలసిన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకము, ఆధార్ కార్డు తీసుకుని ఆయా రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లవలసిందిగా తెలియజేశారు.

## ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో భాగంగా ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం నుంచి ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో భాగంగా పోతిరెడ్డిపాడు గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎత్తిపోతల పథకం పనులను వైస్సార్సీపీ రైతు విభాగం అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు అంబకపల్లి ప్రసాద్ రెడ్డి, గుణకానపల్లి సూరి, ఎస్సీ సెల్ అగ్రహారం రవి, గునకనపల్లి శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీరు అందించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని, పనులుత్వరితగతినపూర్తి చేసి రైతులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సాగునీటి పథకాలు రైతుల సంక్షేమానికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా కార్యక్రమంలోపాల్గొనినాయకులతోతమ సమస్యలను తెలియజేశారు. అధికారులు త్వరగాస్పందించిసమస్యలకుపరిష్కారంచూపాలని నాయకులు కోరారు.



# బీసీ సదస్సును జయప్రదం చేయాలని పిలుపు

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి. సుబ్బారెడ్డి..




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :** ఈనెల ఈనెల 8వ తేదీన కడపలో జరగనున్న బీసీ సదస్సు కార్యక్రమానికి బీసీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఎర్రగుంట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాధాకృష్ణ, గుడిపాటి నరసింహులు బీసీ సోదరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గుర్తు చేశారు. గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలను తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారని పక్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల సందర్భంగా కుల గణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందని గుర్తు చేశారు. ఇక్కడి రాష్ట్రంలో కూడా జన గణనలో కుల గణన చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కులాల వారిగా సామాజిక ఆర్థిక స్థితిగతులు సంపద పంపిణీ అవకాశాల అసమానతలు స్పష్టంగా తెలియకుండా పోయాయని అన్నారు. ఫలితంగా వెనుకబడిన వర్గాల బీసీ జాబితాలో ఉన్న కులాలు రాజకీయ శక్తి విద్య ఉద్యోగాలు ఆర్థిక సామాజిక స్థితిగతులు సంపద పంపిణీ అవకాశాలు సమానత్వాన్ని తెలుసుకునే విధంగా సమగ్రంగా జరిపించాలని అన్నారు. కుల గణన జరగడం వల్ల లభించే ప్రయోజనాలు అన్నగారిన వర్గాలకు రావలసిన రిజర్వేషన్లు, సామాజిక కార్యక్రమాలు మరింత లక్షబంధంగా అమలు చేయవచ్చని తెలిపారు. కుల వ్యవస్థ ఏర్పడుతున్న అడ్డంకులను గుర్తించి పరిష్కరించవచ్చని దాగి ఉన్న కఠిన వాస్తవాలను సమాజ ముందు పెట్టవచ్చని అన్నారు. ఈనెల 8వ తేదీన కడప బిసి భవన్ లో జరుగునున్న బీసీ సదస్సుకు పెద్ద ఎత్తున బీసీ సోదరులు హాజరుకావాలని సిపిఐమండలసమితిపక్షానవిజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ దేరంగుల శ్రీనివాసులు, ఆంజనేయులు కొమ్ము సహదేవుడు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

– స్వచ్ఛందంగా పాల్గొన్న విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మిట్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్,ఎస్.వి.ఎస్ చారిటబుల్ ట్రస్ట్,తిరుపతి మరియు మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంకు వారి ఆద్వర్యంలో రక్తదాన శిబిరము కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసరమ న్నారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానం.ఇదొక నిస్వార్థమైన చర్య,సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా అన్నారు.రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలి. అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుందన్నారు.గ ణాంకాల ప్రకారం మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం అవుతుందని,ప్రమాదాలు జరిగి ప్రాణాపాయ పరిస్థితులలో రక్తం అందుబాటు లో లేక చాలామంది చనిపోతున్నారని ,అటువంటి పరిస్థితి కలగకుండా ఉండాలంటే యువత ముఖ్యంగా సామాజిక బాధ్యతతో మెలిగి ఆపద సమయంలో ఎదుటివారికి సహాయం చేయాలని తెలిపారు.కానీ అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తున్నారన్నారు.అయితే కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చుననే భయంతో వెనకడుగు వేస్తున్నారన్నారు.వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు .విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.సుమారు 120 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమములో మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంకు ప్రతినిధి బాలచంద్ర నాయుడు,డాక్టర్ హరి కుమార్,మెడికల్ ఆఫీసర్,యూనివర్సిటీ హెల్త్ఆఫీసర్ డాక్టర్ చెన్నయ్య ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పి.రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు లభించే కోర్సులపై దృష్టి సారించాలి

– విశ్వం డిగ్రీ కళాశాలలో లాక్మీ అకాడమీచే వర్క్ షాప్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఉపాధి అవకాశాలు లభించే కోర్సులపై విద్యార్థులు దృష్టి సారించాలని మదనపల్లె పట్టణంలోని లాక్మీ అకాడమీ ఉపాధి కోర్సులకు చక్కని వేదికని పలువురు వక్తలు పేర్కొన్నారు.గురువారం విశ్వం డిగ్రీ కళాశాలలో లాక్మీ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యూటీషియన్ కోర్సుపై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె లాక్మి అకాడమీ చైర్మన్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు,నైపుణ్యాభివృద్ధి గురించి వివరించారు.విద్యార్థులు చదువుతోపాటు ఇతర నైపుణ్యాలను అభ్యసించకోవడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు.ప్రస్తుత కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంతోపాటు బ్యూటీషియన్ వంటి వృత్తి ఆధారిత కోర్సులకు కూడా మంచి డిమాండ్ ఉందని చెప్పారు.అనంతరం గుడ్‌విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో తక్కువ ఫీజుతో కంప్యూటర్స్ మరియు ట్యాలీ కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. కంప్యూటర్ కోర్సులతో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.డిగ్రీ అనంతరం కంప్యూటర్ కోర్సులు నేర్చుకుంటే హైదరాబాద్, బెంగళూరు,చెన్నై వంటి నగరాలలో మంచి వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులుసద్వినియోగం చేసుకోవా లని ఆయన పిలుపునిచ్చారు.చివరిగా కళాశాల ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి విద్యార్థులు విద్యతోపాటు అదనపు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని పోటీ ప్రపంచంలోముందంజలోనిలవాలని సూచించారు. ఇందులో భాగంగా లాక్మి అకాడమీ సిబ్బంది ఫేషియల్‌డెమోనిర్వహించి,ఫేషియల్ ముందు మరియు తర్వాత ఉండే మార్పులను ప్రత్యక్షంగా చూపించారు.విద్యార్థులుఉత్సాహంగాపాల్గొని బ్యూటీషియన్ కోర్సుపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రఘునాథరెడ్డి ,అధ్యాపకు లు,మదనపల్లి లాక్మీ అకాడమీ నుండి సౌజన్య,వెంకటేష్ బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాతల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

– కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నదాతల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు.గురువారం అన్నమయ్య జిల్లా,కందూరు గ్రామంలో ఆయన పర్యటించి రైతులతో మమేకమై వారితో కలిసి స్వయంగా వరినాట్లు వేశారు.ఇది రైతులతో మాటలకే కాదు,పనులతోనూ నిలబడుతున్న నాయకత్వానికి నిదర్శనం.ఈ సందర్భంగా సింగం రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కాగితాలకే పరిమితం కాకుండా రైతుల ఖాతాల్లోకి నేరుగా చేరాలని గట్టిగా డిమాండ్ చేశారు.కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)కు చట్టబద్ధమైన హామీ, సమయానికి పరిహారం,మధ్యవర్తుల తొలగింపు అత్యవసరమన్నారు.అన్నదాతలకు హామీలు కాదు, హక్కులు కావాలన్నారు.రైతు బాగుంటేనే, రాష్ట్రం బాగుంటుందన్నారు.రైతుల కోసం చివరి వరకూ కిసాన్ కాంగ్రెస్ పోరాడుతుం దన్నారు. రాష్ట్రంలోనికూటమిప్రభుత్వం,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు.అన్నదాతలజీవితాల్లోవెలుగులు రావాలంటేతిరిగికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉందని ఆయన స్పష్టం చేశారు

# అధికారం ఉన్నప్పుడు నరరూప రాక్షసుడు,,, ప్రతిపక్షంలో అమాయకుడు


– సైకో లెవెన్ మోహన్ రెడ్డి – జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర




**చిట్వేలి, మేజర్‌న్యూస్;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓర్వలేక గతంలో తాము చేసిన ఘోరాలు బయటకు వస్తుంటే జగన్మోహన్ రెడ్డి, భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడ్డాడు తిరుమల కలియుగ దైవం వెలసినచోట లడ్డులో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికి నిజం సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్న సైకో లెవెన్ మోహన్ రెడ్డి, బుకాయిస్తున్నారు అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ఘాటు విమర్శలు చేశారు. గురువారం, చిట్వేలి మండల జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్,డి,డి,బి, ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్లు ఉన్నాయని చెప్పారు. ఆ విషయం బయటకు వచ్చాక ప్రభుత్వం విచారణ చేపట్టిందని విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారని తేల్చిందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం కచ్చితంగా దోషులను చట్టం ముందు నిలబెడుతుంది దాన్ని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబును జగన్ మోహన్ రెడ్డి, ఒక పావుగా వాడుకున్నారని విమర్శించారు. సిబిఐ మాకు క్లీన్ చిట్ ఇచ్చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, క్షమాపణలు చెప్పాలి అంటూ జగన్ గోల చేస్తున్నారు. ఎక్కడ క్లీన్ చీట్ ఇచ్చిందో చూపించండి అని ఘాటుగా మాట్లాడారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసేలా ఒక ఫ్లెక్సీ వేయగానే గగ్గోలు పెడుతున్నారు అంటే వీళ్లకు భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి అర్థమైంది అన్నారు. ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగన్ వైసీపీ సిద్ధం సభల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసిపి గంజాయి బ్యాచ్ తో కొట్టించి కాళ్లతో తన్నినప్పుడు ఏమైంది నీ సంస్కారం మీ విలువలు అప్పుడు రాక్షసానందం పొందింది జగన్ కాదా అని అడుగుతున్నామన్నారు. ఆ ఫ్లెక్సీలో వాస్తవాలు ప్రజలకు చెప్పేలా ఉండడంతో జగన్ అర్జెంటుగా సంస్కారం గుర్తుకొచ్చిందని ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు తిట్టిన తిట్లు కాదు అవి బూతులే కాదంటూ ఒక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సర్టిఫికెట్ ఇస్తున్నాడంటే అతను మానసికంగా ఎంత దిగజారి పోయాడో తెలుస్తుందన్నారు. లండన్ మందులు కూడా పనిచేయడం లేదు డోస్ పెంచాల్సిన అవసరం ఉందని అద్దేవ చేశారు. బూతులు అంటే ఆయనకు మహా ఇష్టం అవి పవిత్ర వాక్యాలు మాదిరి వినిపిస్తాయి అంబటి రాంబాబు, కొడాలి నాని, జోగి రమేష్, వంశి, పేర్ని నాని, వాడే బూతులు ఆయనకు మినసంపుగా ఉంటాయేమోనని విమర్శించారు. ఆయన దిగజారుడుతనం ఏ స్థాయిలో ఉందంటే ఆయన తన సొంత చెల్లెలు పసుపు చీర ధరిస్తే కూడా ఓర్చుకోలేక అవాక్కులు చవాకులు మాట్లాడించి అతని రోత మీడియాలో చండాలపు రాతలు రాయించాడు. అలాంటి నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తికి సభ్య సమాజంలో తిరిగే అర్హత ఉందా అని విమర్శించారు. అంబటి రాంబాబు, అనే వ్యక్తి సంస్కారం ఉన్న వాడు అంట నిజమే రాష్ట్రమంతా అతన్ని ట్రిపుల్ ఎక్స్ రాంబాబు అంటారు. అది జగన్ ఇచ్చిన సర్టిఫికెట్ కాదు సంజన, సుకన్య, ఇచ్చారు. ఆ సర్టిఫికెట్ కి జగన్ కూడా అండర్స్ మెంట్ ఇచ్చాడు అంటే రాంబాబు త్రిబుల్ ఎక్స్ పెర్ఫార్మర్స్ గా బాగా నచ్చి ఉంటుందేమోనని వద్దేవా చేశారు. ఇకపోతే రాంబాబుని కాపు టైగర్ అని పొగిడి కాపు సామాజిక వర్గాన్ని అవమానించారన్నారు. కాపు కుల ప్రతిష్టను నిలబెట్టే పని ఒక్కటైనా అంబటి రాంబాబు, చేశాడా పైగా రాంబాబు అనే వ్యక్తి కాపులను తీవ్రంగా అవమానించినవాడు కాపులు తాగుబోతులు తిరుగుబోతులు అంటూ తిట్టినవాడు ఈరోజు కాపు టైగర్ ఎలా అయ్యాడని ప్రశ్నించారు. కాపు నాయకులంటే ఒక సీకే నాయుడు, వెంకటరెడ్డి నాయుడు, కోడి రామ్మూర్తి, గొప్ప మల్ల యోధుడు తోట నరసయ్య నాయుడు, తోట నరసయ్య నాయుడు, గన్న భక్తుల పెద్ద తాత దానశీలి ఇలాంటి మహానుభావులు కాపు సామాజిక వర్గంలో ఉన్నారు. ఇలాంటి మహానుభావులను అనండి టైగర్ అని మేము కూడా ఒప్పుకుంటాం అని అన్నారు. సత్తన్న పల్లెలో ఒక మైనర్ బాలుడు చనిపోతే వచ్చిన పరిహారం సగం లంచంగా తినేసిన అంబటి రాంబాబును గురించి పొగిడి అతను సంస్కారవంతుడు టైగర్ అని పొగడాలి సన్మానాలు చేయాలి అంటే ఎలా జోకర్ మోహన్ రెడ్డి గారు అని అడిగారు. కచ్చితంగా మీరు అనుకుంటున్నా టైగర్ కి చెప్పులతో సన్మానం చేసే రోజు దగ్గరలో ఉందన్నారు. జగన్ అనే వ్యక్తి వీకెండ్ పొలిటిషన్ ఈరోజు గురువారం, ఈరోజు సాయంత్రం రేపు ఉదయాన్నే ఇండిగో ఫ్లైట్ ఎక్కేసి బెంగళూరు వెళ్ళిపోతాడు అతనికి రాష్ట్ర ప్రజల గురించి వారి అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే బాధ్యత లేదా అని విమర్శించారు. నిజంగా ప్రజలపై బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలి అక్కడ తిరుమల, లడ్డు గురించి చర్చించాలి బాధ్యత కలిగిన వాడు అయితే అతనే తిరుపతి లడ్డు గురించి చర్చిద్దామని అసెంబ్లీలో కోరాలి. గెలిచాక ప్రమాణ స్వీకారానికి వచ్చారు తప్ప ఒక్కసారైనా అసెంబ్లీ ముఖం చూసారా అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా ఉన్న జగన్‌క్రికెట్ టీంకి ఎమ్మెల్యే జీతాలు ఎందుకు ప్రోటోకాల్స్ ఎందుకుఅనిఎద్దేవచేశారు. కూటమి ప్రభుత్వం కచ్చితంగా చట్టబద్ధమైన పాలన చేస్తుంది ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా కుట్రపూరిత రాజకీయాలు చేసే వారిని కట్టడి చేస్తామని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలి మన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచాలి గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలి అనే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముందుకు వెళుతున్నారని గుర్తు చేశారు. జగన్ అరాచకంతో ముందుకు వెళ్లాలి అనుకుంటే కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన కు మాదిరి ఆటవిక పాలన చేయడం మా కూటమి ప్రభుత్వానికి తెలియదని మాది అభివృద్ధిపాలనవైపు వెళ్లే ప్రభుత్వమని ఘాటుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, జనసేన మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మద్దూరి మన్మథ, బీసీ నాయకులు నారకట్ల గంగయ్య, పెద్దంగా సాయి, మాదాసు శివ, కొని శెట్టి చక్రి, దాది రామచంద్ర, మహంకాళి నాగేంద్ర, జనసేన బీసీ నాయకులు తమ్మిశెట్టి వెంకటేష్, మాదినేని రాజా, గంధం శెట్టి వెంకటేష్, కోలమని, మోదగుల రామయ్య, ప్రణీత్ గౌడ్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బఠానీలే కదా అని లైట్ తీసుకోకండి

– వీటివల్ల ఎన్నో ప్రయోజనాలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** బఠానీ చాలా పోషకమైన కూరగాయ. ఇందులో ఉండే క్యాల్షియం, విటమిన్ కె, ఫాస్ఫరస్ ఎముకలను స్ట్రాంగ్ గా చేస్తాయి. బఠానీ తింటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏంటంటే? చలికాలంలో చాలా తాజా పండ్లు, కూరగాయలు మార్కెట్లో లభిస్తాయి సీజనల్ కూరగాయలు తినడం శరీరానికి మేలు చేస్తుంది. చలికాలంలో వచ్చి బఠానీలు మార్కెట్లో దొరుకుతాయి. ఈ పోషకమైన కూరగాయలు చలికాలంలో పుష్కలంగా లభిస్తాయి. అదేవిధంగా, కొన్ని ప్రదేశాలలో దీనిని బఠానీలు అని కూడా పిలుస్తారు. అనేక పోషకాలు సమృద్ధిగా ఉన్న బఠానీలను మనం రోజువారీ ఆహారంలో వివిధ వంటకాల్లో ఉపయోగించుకుని ఆహార రుచిని పెంచుకోవచ్చు. చలికాలంలో బఠానీలు తినడం వల్లచాలాప్రయోజనాలు ఉన్నాయి. ఈ బఠానీలను తొక్క తీసి ఫ్రీజర్లో నిల్వ ఉంచితే నెల రోజుల పాటు ఉపయోగించవచ్చు. బఠానీలు ప్రోటీన్లు, విటమిన్లు సికెబి6, ఫైబర్, ఐరన్ కలిగి ఉంటాయి. కూరగాయల తయారీ, పులావ్, బిర్యానీ, సూప్లు, సలాడ్లు, స్నాక్సు, పరాటాలు, సమో సాలు వంటి వివిధ వంటకాలలో దీనిని ఉపయోగిస్తారు. ఇది కూరగాయలు ఇతర ఆహారాలకు మరింత రుచిగా ఉంటుంది. బఠానీల్లో ఫైబర్ అధికంగా . ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బఠాలనీలు తింటే మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందుతారు. అంతే – కాకుండా బఠానీలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉండేందుకు సహాయపడుతుంది. దీంతో బరువు అదుపులో ఉంటుంది. ఈ బఠానీలలో యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం ఉంటాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడం లో సహాయపడతాయి. దీనితో పాటు ఇందులో ఉండే విటమిన్ సీ,యాంటీఆక్సిడెంట్లు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చలికాలంలో మీ ఆహారంలో బఠానీలు ఉండేలా చూసుకోండి. ఎందుకంటే బఠానీలలో కాల్షియం, విటమిన్ కె, ఫాస్ఫరస్ కూడా ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపే తం చేయడానికి ఉపయోగపడతాయి. బఠానీలలో లుటిన్, జియాక్సంతిన్ వంటిపోషకాలు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, వృద్ధాప్యంతో సంబంధం ఉన్న సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రత్యేకంగా శాఖాహార ఆహారాన్ని అనుసరించే వారికి బఠానీలు మంచి ప్రొటీన్‌ఇస్తుంది. బఠానీలు కండరాలను బలోపేతం చేయడమే కాక రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. అలాగే మధుమేహంతో బాధపడేవారు నిత్యం బఠానీలు తీసుకోవాలి. బఠానీలు తక్కువ గ్లైసెమికన్ను కలిగి ఉంటాయి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే బఠానీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ముడతలు పడకుండా కాపాడుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా మెరిసేలా చేస్తుంది. రక్త లోపాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన మొదలియార్ సంఘం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మొదలియార్ సంఘం తరుపున అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు.మదనపల్లె పట్టణం మోతీ నగర్ నందు టిఫన్ సెంటర్ నిర్వహిస్తున్న సిపాయి కుమార్ గురువారం ఉదయం శివైక్యం చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ముదలియార్ సంఘంమదనపల్లె ప్రెసిడెంట్ ధరణి, సెక్రెటరీ ఏ.కృష్ణచరణ్,గౌరవ సభ్యులు ఎం. పి.ఆనందన్,నాగరాజులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.

# పార్నపల్లి టు న్యూఢిల్లి బేస్‌బాల్ క్రీడాకారుడు చైతన్య




**లింగాల మేజర్‌న్యూస్** లింగాల మండలంలోని మారుమూల ప్రాంతమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పార్నపల్లిలో పదవ తరగతి చదువుతున్న నాగచైతన్య అనే విద్యార్థి జనవరి 30 నుండి ఫిబ్రవరి 3 వరకు న్యూఢిల్లీలో జరిగిన బేస్‌బాల్ అండర్19 స్కూల్ గేమ్స్ జాతీయ క్రీడలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచాడు.పార్నపల్లి వంటి గ్రామం నుండి భారత రాజధాని న్యూఢిల్లీ వరకు మా పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయిలో పాల్గొనడం ఎంతో గర్వకారణమని పాఠశాల ఇంచార్జ్ మధుసూదన్ రావు, ఫిజికల్ డైరెక్టర్ విక్టర్ మరియు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా నాగచైతన్యను ఆయన తల్లిదండ్రులు నాగార్జున, శివ పార్వతి, గ్రామ ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు

# మొదటి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్.**రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజారు నందు షేక్ అక్రమ్ మేనల్లుడు బుధవారం మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృహంలో పుట్టినరోజు పండుగను పురస్కరించుకొని చిన్నారి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్వర్ బాషా, సిద్దయ్య, ఎంపిటీసీలు రౌఫ్, మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నూతన పైప్ లైన్స్ వేయాలి

- కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా డిమాండ్
- కాంగ్రేస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ధర్నా

సంఘీభావం తెలిపిన వైసిపి కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మి దేవి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని కోనేటి కాల్వ వీధి కూడలిలో తాగునీటి సమస్యపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిస్థితి మారిందని విమర్శించారు. రెండో మైసూర్ గా పేరుపొందిన ప్రొద్దుటూరు ప్రజలకు మాత్రం శుద్ధమైన తాగునీరు అందక, మురికి నీరు తాగాల్సిన దుస్థితి ఏర్పడింది" అని అన్నారు. "అవార్డులు అందుకోవడంలో ముందున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మాత్రం చివరి స్థానంలో నిలుస్తోంది" అని తీవ్రంగా విమర్శించారు. ప్రొద్దుటూరు పట్టణంలో తాగునీటి సమస్య ఎన్నేళ్లుగా కొనసాగుతున్నా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు. పట్టణంలో దశాబ్దాల క్రితం వేసిన వాటర్ పైప్‌లైన్‌లు తమ జీవితకాలం పూర్తయ్యినా ఇప్పటికీ మార్పులు చేయలేదని తెలిపారు. పాత పైప్‌లైన్‌లు పూర్తిగా తుక్కు పట్టి, కాల్వల నీరు పైపుల్లోకి చేరడంతో ప్రజలకు కలుషిత నీరు సరఫరా అవుతోందన్నారు. ముఖ్యంగా చౌడేశ్వరి నగర్ నుంచి గంగమ్మ దేవళం వీధి వరకు నాలుగు వార్డులకు తాగునీటి కనెక్టివిటీ ఉండగా, 10, 11, 12, 13 వార్డులకు ప్రధాన పైప్‌లైన్ పూర్తిగా పాడైపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కలుషిత నీరు తాగడం వల్ల వాంతులు, విరోచనాలు, విష జ్వరాలు, చర్మవ్యాధులు వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఇర్ఫాన్ భాష ఆందోళన వ్యక్తం చేశారు. మురుగునేటి వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతే ఎవరిది బాధ్యత? ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే పరిస్థితిని ప్రభుత్వం తక్షణమే సీరియస్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత పైప్‌లైన్‌లను వెంటనే తొలగించి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి శుద్ధమైన తాగునీరు అందించేవరకు తాము ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ ఎల్లయ్య, ఖలందర్, మైనారిటీ నాయకులు షేక్ మౌలాలి, గౌస్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై శ్రీ రంగనాథుడు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి శ్రీ రంగనాథ స్వామి వారు శ్రీదేవి భూదేవి అమ్మవారులతో కలిసి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారి శ్రీదేవి భూదేవి అమ్మవారితో కలిసి గ్రామపర్యటనకావించారు. స్వామివారికిశ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అరవీటి నారాయణరెడ్డి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో కె.వి రమణ ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎస్,టెట్‌ల రద్దు కోరుతూ ఢిల్లీలో మహాధర్నా

ఢిల్లీ ఎఐజాక్టో మహాధర్నాలో పాల్గొన్న కలసపాడు ఎస్టీయూ నాయకులు



**కలసపాడు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐజాక్టో(ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరిగిన మహాధర్నా కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి, సీనియర్ నాయకుడు బి.సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఎస్టియు అనుబంధ జాతీయ ఉపాధ్యాయ సంఘాలైన ఏఐఎస్టిఎఫ్ మరియు ఏఐఎఫ్ఈటిఓ తదితర సంఘాలతో ఏర్పడిన ఏఐజాక్టో ఆధ్వర్యంలో టెట్ మరియు సిపిఎస్ రద్దు,జాతీయ విద్యాహక్కు చట్టంనకు సవరణలు,ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, పాఠశాలల విలీన ప్రక్రియ నిలిపివేత,విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది రెగ్యులరైజేషన్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించడం, ప్రాథమిక పాఠశాలలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించడం, పాఠశాలలకు కేటాయించే నిధులు పెంచాలని తదితర డిమాండ్లతో జాతీయస్థాయిలో ఏర్పడిన ఏఐజాక్టో ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులందరికీ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) తప్పనిసరి అన్న నిబంధనలతో దేశంలోని లక్షలాది మంది టీచర్లు గందరగోళ పరిస్థితులలో తీవ్ర మానసిక ఆందోళనతో నలిగిపోతున్నారన్నారు. అన్ని రకాల అర్హతలతో ఉపాధ్యాయులుగా నియామకం పొంది ఇరవై,ముప్పై సంవత్సరాలు టీచర్లుగా పనిచేసిన వారు కూడా టెట్ పాస్ కావాలని నిబంధనలు విధించడం సరికాదన్నారు. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన తరువాత నియామకం పొందిన వారికి మాత్రమే ఈ టెట్ నిబంధనను వర్తించేలా, మిగిలిన వారికి మినహాయింపు ఇచ్చేలా స్పష్టత ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా గత రెండు దశాబ్దాల కాలంగా కొత్త పెన్షన్ విధానమైన సిపిఎస్ ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానమైన ఓపిఎస్ ను అమలు పరచాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు నెత్తినోరు కొట్టుకుంటుంటే ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణం అన్నారు. ఓపిఎస్ తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాలను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. వెంటనే భేషరతుగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరిచేలా ఉన్న పాఠశాలల విలీన ప్రక్రియ మరియు మూసివేత ప్రక్రియలకు స్వస్తి పలకాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు కల్పించాలన్నారు. తదనంతరం కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## సిద్ధవటం తహశీల్దార్ అక్రమాలపై విచారణ జరపాలి

ఏపి దళిత వేదిక అధ్యక్షులు శివ కుమార్



**కడప టౌన్, మేజర్ న్యూస్ :** సిద్దవటం మండల తహశీల్దారు ఆకుల తిరుమల బాబు అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలని ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక సిద్ధవటం మండలం అధ్యక్షులు బత్తల శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తహశీల్దార్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు తమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించామని తెలిపారు. తహశీల్దారు పనితీరు ఆయన అవినీతికి పరాకాష్టగా మారిందని, దళితుల కొరకు పని చేస్తున్న కార్యకర్తలకు ప్రాణరక్షణ కరువైపోతున్నదన్నారు. తిరుమల బాబు అవినీతి అక్రమాలపై తగు చర్యలు తీసుకుని అగ్రవర్ణాల నుండి దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. సిద్ధవటం మండల తహశీల్దారుగా 2025 మే నెలలో తిరుమల బాబు విధులలో చేరారు. 2018లో పోరుమామిళ్ల డిప్యూటీ తహశీల్దారుగా చేరారు. తదుపరి 2019 నుండి 2025 మే వరకు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కడప రెవిన్యూ డివిజనల్ కార్యాలయము సంబ ంధించి చుక్కల భూముల డిప్యూటీ తహశీల్దారుగా పని చేశారు. ఆపై సిద్ధవటం అడాక్ తహ శీల్దారుగా వచ్చారు. చుక్కలభూముల డి.టి.గా పని చేస్తున్నపుడు చింత కొమ్మదిన్నెమండలంలోడివిజన్‌పరిధిలోను మండలాలోని చుక్కల భూము లను నియమ నిబంధనలను తుంగలో తొక్కి అప్పటి ప్రభుత్వం లోని బడా నాయకుల పేరు క్రమబద్ధీకరించి వారి నుండి కోట్లరూపాయలముడుపులుపొందారని ఆరోపించారు. ఉన్నతాధి కారులు విచారణ జరిపిస్తే అన్ని విషయాలువెలుగులోకివస్తాయని ఆయన తెలిపారు

# ఉపాధి హామీ పరిరక్షణ పోరాటంలో భాగస్వాములు కండి

– రైతు కూలీలకు ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి పిలుపు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల పవన్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మదనపల్లి మండలం సిటిఎంలో వైయస్ షర్మిల పర్యటన జరిగింది. మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలు మధ్య జరిగే శ్రీ నల్లవీర గంగాభవాని అమ్మవారి జాతరలో భాగంగా పగలు తిరుణాలలో ఆమె పాల్గొన్నారు. అలాగే భక్తులకు ప్రజలకు అభివాదం చేస్తూ ఆమె అమ్మవారి ఆలయం వరకు పర్యటించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పర్యటనలో షర్మిలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జాతరలో భాగంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదల ఆకలి తీర్చడానికి కరువు పనిగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మొదలైంది. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఈ పథకం అద్భుతంగా అమలైతే,ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఈ పథకానికి గ్రహణం పట్టిందని వై.ఎస్.షర్మిల అన్నారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కొత్తగా విబి రామ్ జి అనే చట్టాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారం పడుతుందని,జీతాలే ఇచ్చే పరిస్థితిలో లేని రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం చెల్లించగలవా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్న 125 రోజుల పని అనేది ఒక పచ్చి మోసమన్నారు. కాంగ్రెస్ హయాంలో 100 రోజుల పనిని ఒక హక్కుగా కల్పించారు. కానీ బీజేపీ హయాంలో సగటున 52 రోజులు కూడా పని ఇవ్వలేకపోయారు. సరిగ్గా 100 రోజులే పని ఇవ్వలేని వారు ఇప్పుడు 125 రోజులు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. గతంలో పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు ఉండేవని,ఇప్పుడు మంచినీరు కూడా దొరకని పరిస్థితి నెలకొందని, రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలంలో సుమారు 50 లక్షల జాబ్ కార్డులను తొలగించడం దారుణమన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో కోటి 10 లక్షల జాబ్ కార్డులు ఉండేవని,నేడు వాటిని 65 లక్షలకు కుదించడం అత్యంత దుర్మార్గమన్నారు. రామ్ జి చట్టం అమలు లోకి వస్తే మళ్లీ గ్రామాల్లో వలసలు,ఆకలి చావులు పెరుగుతాయన్నారు. పేదలకుఅండగా ఉండాల్సిన మన్రేగాను కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ పరిరక్షణ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగం రామకృష్ణారెడ్డి,కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## 12వ పీఆర్సీ, బకాయిల చెల్లింపుపై వినతి

**-ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని కలిసిన**
**- ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం..**



**కమలాపురం మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, వారికి రావలసిన ఆర్థిక బకాయిలపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కమలాపురం తాలూకా అధ్యక్షుడు ఓబులేసు ఆధ్వర్యంలో కమలాపురం శాసనసభ్యుడు కృష్ణ చైతన్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, ముఖ్యంగా 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, మధ్యంతర భృతి ప్రకటించాలంటూ విన్నవించారు, అలాగే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు, డీఏ సరెండర్ లీవులు తదితర బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు, ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగులకు న్యాయం చేయాల్సిందిగా ఎమ్మెల్యేను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రఘురామనాయుడు, కార్యదర్శి కృష్ణ ప్రసాద్, రాష్ట్ర నాయకుడు సుదర్శన్ రెడ్డి, తాలూకా సభ్యులు చందన్, హర్ష, సత్యవతి తదితరులతో పాటు సుమారు 20 మంది సభ్యులు పాల్గొన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ కి కేరాఫ్ అడ్రస్ వైసీపీ

**- జనసేన నాయకుడు గురివిగారి వాసు**



**నందలూరు మేజర్ న్యూస్:** పవిత్రమైన తిరుమల దేవస్థానం లో గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన లడ్డు మహా ప్రసాదం కల్తీ వ్యవహారంపై ప్రెస్ మీట్ నిర్వహించిన కడప జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి గురవిగారి వాసు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల దేవస్థానంలో గత వై సీ పి హయంలో శ్రీవారి లడ్డు తయారీలో నెయ్యి కి బదులు రసాయనాలతో కూడిన సింథటిక్ పదార్థాలు కలిగిన నెయ్యి తో కల్తీ లడ్డూలను తయారు చేసి కోట్లాది మంది హిందువుల భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వై సీ పి నాయకులు వ్యవహరించారని అన్నారు.ఇటీవల సిట్ దర్యాప్తులో పవిత్రమైన తిరుమల లడ్డు తయారీలో ఒక్క చుక్క ఆవు పాలు లేకుండా, కృత్రిమ నెయ్యిని వినియోగించారని కుండబద్దలు కొట్టినట్టు చెబుతున్నప్పటికీ వైసీపి శ్రేణులు దీన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ఇలాంటి వైసీపీ చేస్తున్నా అబద్దాలను ప్రజల్లోకి బలంగా వార్డ్,గ్రామ, మండల , నియోజకవర్గ స్థాయిలో ప్రతీ గడపగడపకి వివరిస్తామని మరియు ఈ కృత్రిమ నెయ్యి 2019 నుండి 2024 మధ్య వరకు సుమారు ఒక లక్షా 80వేల కేజీల కల్తీ నెయ్యి లడ్డు ప్రసాదం లో వాడారని తద్వారా గత ప్రభుత్వ పెద్దలకు సుమారు 235కోట్లు లభించినది తెలిపారు..ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నందలూరు మండల నాయకులు బన్నీ,హర్ష వర్ధన్,అరుణ్ పాండే, శివ, మని, ప్రతాప్, శివ ప్రసాద్ (గాంధీ), వంశీ మండేమ్, సురేంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై ఉక్కు పాదం..

**-2 హిటాచీలు 1 జెసిపి 1 టిప్పర్ ను సీజ్ చేసిన ఆర్డీవో చంద్రమోహన్.**



కాశి నాయన మేజర్ న్యూస్. కాశినాయన మండలంలోని మూలపల్లె గ్రామ సర్వేనెంబర్ 1 లో ఉన్న సుమారు 18 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటున్న భూకబ్జాదారులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆర్డీవో చంద్రమోహన్ తెలిపారు. గురువారం ఆయన అవధూత కాశి నాయన మండలంలో జరుగుతున్న భూ కబ్జా విషయంలో చురుకుగా పాల్గొని రాత్రి రాత్రికి ఏర్పాటుచేసిన రెండు హిటాచిలను ఒక జెసిపి ఒక టిప్పర్ను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూలపల్లి ఒకటి సర్వే నెంబర్లు సుమారు 1500 నుండి 1800 వరకు ప్రభుత్వ భూమి ఉండగా అందులో 354 ఎకరాలను ఫారెస్ట్ అధికారులకు కేటాయించామని మిగిలిన భూమిని సర్వే చేసి సబ్ డివిజన్ చేసి కొంతమందికి పట్టాలిచ్చామని తెలిపారు. ఈ నేపథ్యంలో మిగిలిన భూమిని కొంతమంది కబ్జాదారులు రాత్రికి రాత్రి పెద్ద పెద్ద వాహనాలు పెట్టి ఎకరాలు ఎకరాలు స్వాధీనం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే తమ సిబ్బందితో వచ్చి వాటిని సీజ్ చేసామని తెలిపారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాల్పడిన వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ విషయంపై సంబంధిత తహసిల్దార్ శ్రీనివాసులు తగిన నివేదికలను వెంటనే సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.



# రెవెన్యూ మ్యుటేషన్ల అర్జీలను వివరణాత్మకంగా పరిష్కరించాలి

**- రీ-సర్వేలో జాయింట్ ఎల్పీఎంలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలి**
**- శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రెవెన్యూ మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో వివరణాత్మకంగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలోని పిపిఆర్ కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని అన్ని గ్రామాల వీఆర్వోలు,గ్రామ సర్వేయర్లు అన్ని మండలాల డిప్యూటీ తహశీల్దార్లు,తాసిల్దార్లకు భూముల మ్యుటేషన్లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం,మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మ్యుటేషన్‌కు సంబంధించిన నిబంధనలు,విధానాలు, కాలపరిమితులపై అధికారులకు సమగ్ర అవగాహన,ఆన్‌లైన్ మ్యుటేషన్ సిస్టమ్ వినియోగంలో సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు భూరికార్డుల ధృవీకరణలో ఖచ్చితత్వాన్ని మెరుగుపరచే అంశాలపై రెవెన్యూ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా ప్రజలు సమర్పించే మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్జిదారులతో ఫోటో తీసుకుని పక్కాగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు.గ్రామాల వారిగా మ్యుటేషన్లకు సంబంధించి రిజిస్టర్లను నిర్వహించాలని,మ్యుటేషన్లను తిరస్కరిస్తే ఎందుకు తిరస్కరించామో స్పష్టమైన కారణాలతో స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని,తిరస్కరణకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లో మరియు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.మ్యుటేషన్లను ఆమోదిస్తే అర్జిదారుల చట్టపరమైన వారసుల వివరాలను,అమ్మకపు పత్రాలను,కుటుంబ వివరాలను పక్కగా చూసి సరిదిద్దాలన్నారు. మ్యుటేషన్ల తిరస్కరణ మరియు ఆమోదాలకు సంబంధించి అక్రమ చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై మాట్లాడుతూ పాసుపుస్తకాలలో తప్పులు ఉంటే నిర్ణీత కాలవ్యవధిలో తప్పులు సరిచేసి నూతన పట్టాదారు పాస్ పుస్తకాన్ని అర్జీదారులకు అందించేలా చర్యలు



చేపట్టాలన్నారు.మార్చి మరియు ఏప్రిల్ నెలలలో జరగబోయే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నిర్నీత కాలవ్యవధిలో పూర్తికావాలని ఆదేశించారు.జిల్లాలో చేపడుతున్న రీసర్వేకు సంబంధించి జాయింట్ ఎల్పీఎంలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ముటేషన్లను నాణ్యతతో పరిష్కరించిన బి.కొత్తకోట మండలం,కురబలకోట గ్రామ వీఆర్వో బి.శ్రీనివాసులును అభినందించారు.ఆగస్ట్ 15కు ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాల జాబితాలో శ్రీనివాసులును చేర్చాలని ఆదేశించారు.ముటేషన్లకు సంబంధించిన అర్జీలను నాణ్యతతో ఏ విధంగా పరిష్కరించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి,జిల్లా కలెక్టరేట్లోని ల్యాండ్ సెక్షన్ సూపర్ ఇంటెండెంట్ శ్రావణి రెవెన్యూ సిబ్బందికి వివరించారు.ముటేషన్ల పరిష్కారంలో ఎక్కడ తప్పులు దొర్లుతాయి వాటిని ఏవిధంగా సరిదిద్దాలి వంటి అంశాలను రెవిన్యూ సిబ్బందికి ఆమె వివరించారు.మ్యుటేషన్ ప్రక్రియలో దరఖాస్తు స్వీకరణ నుండి పట్టాదారు పాస్‌బుక్ జారీ వరకు ఉన్న వివిధ దశలను శిక్షణలో సవివరంగా వివరించారు.మీసేవ లేదా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ,తహశీల్దార్ ద్వారా అడంగల్ పరిశీలన మరియు ఫారం-8 నోటీసు జారీ,వీఆర్వోల ద్వారా క్షేత్రస్థాయి విచారణ,సబ్ కలెక్టర్ లేదా ఆర్డిఓ స్థాయిలో పరిశీలన అనంతరం తుది ఆమోదం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ,మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి,డిఆర్ఓ మధుసూదనరావు,రాయచోటి పీలేరు డివిజన్ల ఆర్డీవో శ్రీనివాస్,సర్వే శాఖ ఏడి భరత్ కుమార్,కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది,జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రీయ జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమం

**-జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్**

**కమలాపురం మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు వారు కమలాపుర మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో వివిధ పంటలలో రసాయనకు ఎరువుల విచక్షణాయుత వినియోగంపై మరియు సేంద్రియ జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విచక్షణాయుతంగా రసాయనక ఎరువులను వాడడం వల్ల భూసమతుల్యత దెబ్బతిని పంట ఉత్పాదకత తగ్గిపోతుంది అని, కేవలం రసాయన ఎరువుల ద్వారా పంటను పండిస్తున్న రైతులు నేల మరియు పంట ఉత్పాదకపై హానికరమైన ప్రభావాన్ని చూపుతూ పోషకాల సమతుల్యత లోపించడం జరుగుతున్నది. ప్రస్తుత సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయంలో వాడే వివిధ సేంద్రియ ఎరువులలో జీవన ఎరువులు వాడకం ద్వారా తక్కువ ఖర్చుతో భూమి సారవంతం అయ్యేలా చేయొచ్చని తెలియజేశారు అలాగే ఈ క్రాప్ పంట నమోదు ప్రతి ఒక్క రైతు చేసుకోవాలని ఈ పంట నమోదు ద్వారా అన్నదాత సుఖీభవ అనుసంధానించబడతాయి అని, పంటలపై పూర్తి అవగాహన కల్పించడానికి ప్రభుత్వం వివిధ యాప్ లు రూపొందిస్తుంది అన్నారు.డా. కే. అంకయ్య కుమార్, కార్యక్రమ సమన్వయకర్త మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చాలినంత సేంద్రియ ఎరువులు లభ్యం కానందున రసాయనక ఎరువుల ధరలు మరియు కొరత అధికంగా ఉన్నందున జీవన ఎరువులు ఆవశ్యకత ప్రాధాన్యత రోజుకు పెరుగుతూ ఉన్నది ఈ జీవన ఎరువులు వాడడం వలన నేల భూభౌతిక పరిస్థితులు మెరుగుపరిచి తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ పరోక్షంగా కొన్ని రకాల తెగుళ్ల నుండి మొక్కకు రక్షణ కల్పిస్తూ దిగుబడి మరియు నాణ్యత పెరగడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి అందువల్ల రైతు సోదరులు రసాయనక ఎరువులు తగ్గించి జీవన సేంద్రియ ఎరువుల సమతుల్యంగా వాడి లాభాలు పొందవచ్చు అని తెలియజేసారు మరియు వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు నందు రైతులకు కనీస ధరతో అందుబాటులో ఉన్న జీవన ఎరువులు గురించి తెలియజేశారు. నరసింహారెడ్డి ఏడిఏ కమలాపురం వారు కమలాపురం డివిజన్ రైతులు వ్యవసాయంలో నూతన మరి పెట్టుబడి సానుకూల యాజమాన్య పద్ధతులు పాటించడంలో ఎప్పుడు ముందంజలో ఉండాలని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రసాయనక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ జీవన ఎరువులతో వ్యవసాయం కొనసాగించాలని తెలియజేశారు. డా. కే. సాయి మహేశ్వరీ, శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం వారు జీవన ఎరువులు అనేవి పొడి లేదా ద్రవరూపంలో ముఖ్యమైన సూక్ష్మజీవులతో ఉండి, వీటిని విత్తనశుద్ధి ద్వారా లేదా సేంద్రియ ఎరువులతో కలుపుకొని లేదా మొక్కలపై పిచికారి ద్వారా లేదా డ్రిప్ ద్వారా కుడా వాడవచ్చు అని, అలాగే వివిధ పంటలలో వాడవలసిన జీవన ఎరువుల గురించి వాటి మోతాదు గురించి, వాడవలసిన విధానం గురించి మరియు జీవన ఎరువుల ఉపయోగం వల్ల ప్రయోజనాలు, వాడే విధానంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ప్రవీణ్ ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ అధికారి ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత గురించి, ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు, పి ఎం డి ఎస్, ఎరువుల యాజమాన్యశీ, పురుగు తెగుల నివారణకై ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ రెడ్డి ఏవో ఎఫ్ టి వైఎస్ విజయభారతి ఎ ఓ. టెక్నికల్ జేడీఏ ఆఫీస్, ఎం సరస్వతి మండల వ్యవసాయ అధికారి 40 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.





## సంపత్ రవిదాస్ 649వ జయంతి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం స్థానిక బస్టాండ్ లో సంత్ రవిదాస్ 649 వ జయంతి సందర్భంగా ఆయన చేసిన ధర్మ బోధనలు కులం కాదు కర్మ చేసే పని ముఖ్యమని ఆయన ఆచరించిన సిద్ధాంతాలు ప్రజలు చేసిన ధర్మం బోధ గురించి మాట్లాడి ఆయన చేసినటువంటి చర్మకార వృత్తి చేసే మాదిగ సోదరులకు చిరు సన్మానం నిర్వహించి వారికి ఆయన చిత్రపటాన్ని అందజేసి ఆయన గొప్పతనాన్ని తెలియజేసి ఇటువంటి మరుగున పడిన ఎందరో గొప్ప వారి గురించి బిజెపి అందరికీ తెలియజేయడంలో ముందుంటుందని తెలియజేశాము.

## ఏ.టీ.ఎం, సి.డి.యం. మెషీన్‌లను ప్రారంభించిన కెనరా బ్యాంక్ అరుణ జ్యోత



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** సి.ఎస్.ఆర్. యాక్టివిటీ తాళ్లపాక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన బాలికల మరుగు దొడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంకు ఏ.జీ.ఎం. శ్రీమతి అరుణ జ్యోతి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఇంతటి గొప్ప సహకారాన్ని అందించినందుకు కెనరా బ్యాంక్ ఏ.జీ.ఎం. అరుణ జ్యోతి మరియు డి.ఎం. రమేష్ సన్మానం చేసి, కెనరా బ్యాంక్ యాజమాన్యం వారికి తాళ్లపాక గ్రామ ప్రజలు మరియు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డి.యం. రమేష్ సీనియర్ మేనేజర్ మెర్సీ , బ్రాంచ్ మేనేజర్ ఆకుల సుబ్బారాయుడు, ప్రముఖ న్యాయవాది,తోట ధీరజ్ , బిల్డర్ నాగేశ్వర రాజు మరియు తాళ్లపాక గ్రామ ప్రజలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం తాళ్లపాక కెనరా బ్యాంక్ నందు నూతన ఏటీఎం మరియు క్యాష్ డిపాజిట్ మిషన్లను ఏ.జీ.ఎం. అరుణ జ్యోతి శాస్త్రోపేతం గా ప్రారంభించారు. ఈ సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## గుండాల కోన పరిసర ప్రాంతాలను పరిశీలించిన

**-రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు**

**చిట్వేలి, మేజర్ న్యూస్:**,చిట్వేలి, మండల పరిధిలోని పెద్దూరు, గ్రామం నుండి 8 కిలోమీటర్ల దూరంలో వెలసిన గుండాల కోన కర్మాటేశ్వర స్వామి, ఆలయాన్ని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అన్న విషయాలపై భద్రత వంటి వాటిపై క్షుణ్ణంగా ఆలయ కమిటీ వారితో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అక్కడికి వెళ్లే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా గట్టి ఏర్పాటు చేసేలా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.









# దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**-ఎస్ఎఫ్ఐ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** సినీ నటుడు మోహన్ బాబు, గుండాలచే ఎస్ఎఫ్ఐ నాయకులపై కిడ్నాప్, దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి!! రైల్వే కోడూరులో ఎస్ఎఫ్ఐ సిఐటియు నిరసిస్తూ ధర్నా తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో, గురువారం టోల్గేట్ గాంధీ విగ్రహం వద్ద, తిరుపతి ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసి దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సిహెచ్ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ లతీఫ్ మాట్లాడుతూ,సినీ నటుడు మోహన్ బాబు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడానికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్,ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్సిటీ నాయకుడు వినోదులపై కలెక్టర్ కార్యాలయం వద్ద సినీ నటుడు మోహన్ బాబు అనుచరులుగా ఉన్న 30 మంది వాహనాలలో వచ్చి అమానుషంగా వీరిపై దాడికి పాల్పడడమే కాకుండా తమ వెంట తెచ్చుకున్న వాహనాలలో వీరిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లి చంద్రగిరిలో తమ పాము హౌస్ లో, బంధించి విచక్షణారహితంగా దాడిచేసిన ప్రైవేటు బౌన్స్ గుండాల్ని తక్షణం అరెస్టు చేయాలని, డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులకు అపాయం తలపెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. తప్పులు సరిదిద్దు కోకొండ,దాడికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు. పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. మోహన్ బాబు తో పాటు, వారి కుమారుడు, మంచువిష్ణు, తో పాటు దాదాపు 30 మంది ప్రైవేటు గూండా సైన్యాన్ని, అరెస్టు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన 27 కోట్లు చెల్లించాలని యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని, మోహన్ బాబు యూనివర్సిటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోనీ నడపాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘ నాయకులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వారి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ కార్మిక సంఘం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంది కాళ్ళ మణి, సిఐటియు, సీనియర్ నాయకులు, మోడీ సుబ్బరామయ్య, మండల సహాయ కార్యదర్శి, నగిరిపాటి ఆనంద్, సిఐటియు ఓబులవారిపల్లి మండల కన్వీనర్ నాగిపోగు పెంచలయ్య, తిరుగుడుపల్లి శంకరయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు,మండల అధ్యక్షులు కార్యదర్శులు బాలాజీ,కార్తీక్,వంశీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తు లో వున్నవారి సొత్తు దోపిడీ

**-నేరం జరిగిన రెండు రోజుల్లో దొంగ అరెస్ట్,బంగారు వస్తువులు స్వాధీనం**

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** మద్యం మత్తులో ఉన్నవారే లక్ష్యంగా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న కరుడుగట్టిన దొంగను ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి చోరీ సొత్తు ను స్వాధీనం చేసుకున్నారు. గత నెల 29 వ తేదీన సాయంత్రం ప్రొద్దుటూరు టౌన్ లోని హోమస్ పేట ప్రాంతంలో ఒక మద్యం షాప్ వద్ద ప్రొద్దుటూరు టౌన్ మేదర వీధి కి చెందిన టంగుటూరు ఎల్లాలు, మద్యం సేవించి మత్తులో ఉండి, అటుగా వస్తున్న ఒక వ్యక్తి ని లిఫ్ట్ అడుగగా ఆ వ్యక్తి,మత్తులో ఉన్న వ్యక్తిని తన స్కూటీ పై ఎక్కించుకొని ఒక పథకం ప్రకారం టౌన్ శివార్ల లోని పూజ ఇంటర్నేషనల్ స్కూల్ సమీపాన ఒక నిర్జీవ ప్రాంతానికి తీసుకెళ్లి అతని వొంటి పై ఉన్న ఒక బంగారు గొలుసు, రెండు ఉంగరాలు దోచుకొని అతన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. ఆ మరుసటి రోజు ఉదయం మద్యం మత్తు వదిలిన తర్వాత భాదితుడి కి మెలుకువ వచ్చి తన వొంటిపై వున్న సుమారు మూడు తులాల బంగారు వస్తువులు చోరీ అయినట్లు గ్రహించి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు అయింది. ప్రొద్దుటూరు ఏఎస్పీ యు విభూ క్రిష్ణ ఆదేశాలతో ప్రొద్దుటూరు రూరల్ సిఐ ఎం. నాగ భూషణ్ నేతృత్వంలో, ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది ని ఒక ప్రత్యేక బృందం గా ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లు, సాంకేతిక ఆధారాలతో రెండు రోజుల్లోనే ప్రొద్దుటూరు టౌన్ లోని దస్తగిరి పేట కి చెందిన పాత నేరస్తుడయిన జెస్టాది రాజేష్, అనే నిందితుడిని గుర్తించి గురువారం అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి 20 గ్రాముల బంగారు గొలుసు, రెండు





బంగారు ఉంగరాలతో (విలువ సుమారు 4 లక్షలు )పాటు నేరానికి ఉపయోగించిన స్కూటీని కూడా స్వాధీనం చేసుకొని కోర్ట్ లో హాజరు పరుచగా కోర్ట్ 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. నిందితుడిపై గతంలో ప్రొద్దుటూరు 2 టౌన్ పోలీస్టేషన్ పరిధిలో ఒక హత్య కేసు తో పాటు, ప్రొద్దుటూరు 3 టౌన్, రూరల్, రాజుపాలెం, జమ్మల మడుగు అర్బన్, ఎర్రగుంట్ల, పులివెందుల పోలీస్ స్టేషన్ లలో పలు చోరీ కేసులు నమోదై వున్నవి. కేసు నమోదు అయిన రెండు రోజుల్లోపలే నిందితున్ని గుర్తించి అరెస్ట్ చేసినందుకు ప్రొద్దుటూర్ రూరల్ సిఐ యం.నాగభూషణ్,ఎస్సై శ్రీకాంత్,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దాస్, కానిస్టేబుల్ సునీల్ లను ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. అపరిచితుల లిఫ్ట్ తీసుకోవద్దని, అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు.

# టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆర్థిక చేయూత

మదనపల్లె,మేజర్ న్యూస్ : రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణలో కోర్సు పూర్తి చేసి మంచి నైపుణ్యం సాధించిన విద్యార్థినులను గుర్తించి,వారికి ఆర్థిక సహాయం ద్వారా స్వంత వ్యాపారం ప్రారంభించుకునేందుకు రుణాలు మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా గురువారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్.డి.ఎం) అంజనేయులు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ పొందుతున్న విద్యార్థినులతో నేరుగా మాట్లాడి,వారి నైపుణ్యం,శిక్షణ అనుభవం, భవిష్యత్ వ్యాపార ప్రణాళికల గురించి వివరాలు తెలుసుకున్నారు. మహిళలు స్వయం ఉపాధి సాధించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడం ఎంతో అభినందనీయమని పేర్కొంటూ,అర్హత గల శిక్షణార్థినులకు బ్యాంకు ద్వారా అవసరమైన రుణ సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ రేగడి ప్రసాద్ కుమార్,హెడ్ ట్రైనర్ గుల్నాజ్,సీఎల్ఎఫ్ హెడ్ పూర్ణిమ మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీ ద్వారా మహిళలకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందిస్తూ,వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం సేవలు అందిస్తున్నామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.



## సుచిరిండియా ఫౌండేషనుచే జీనియస్ ఒలింపియాడ్ టెస్ట్

- శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమి పాఠశాలలో నిర్వహించిన సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని నిర్వహించిన సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ ఒలంపియాడ్ పరీక్ష నందు విద్యార్థులు రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయిలలో ప్రతిభ కనబరిచారు. ఎస్.అమీరా,జి.బిందు వర్షిని,జి.రిత్విక్ రెడ్డి,పి.మహమ్మద్ అఫన్ ఖాన్,కే.దేవదక్షిత్, కే.మనస్వి,ఎం.ఉపజ్ఞ,ఆర్.షష్మిత్,ఎస్.ఫజిల్ అహ్మద్ విద్యార్థులను హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో మాజీ విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, చలనచిత్రం నటుడు శ్రీకాంత్ చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఢిల్లీ రెడ్డి తెలియజేశారు.

## బోలా శంకర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు టౌన్ అరుంధతి వాడకు చెందిన నిరుపేద కుటుంబం వికలాంగుడైన కోడూరు వెంకటేష్ కి బోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో నేడు వాసా నీలాంబరి వర్ధంతి సందర్భంగా వాస కుటుంబ సభ్యులు.నిత్యవసర సరుకులు బోలా శంకర్ సేవాసమితిఅధ్యక్షుడు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య సేవాసమితి సభ్యులు చెన్నంశెట్టి రమేష్‌బాబు రత్నయ్య ఆంజనే యులు .నాగరాజా శంకరయ్య రాజేశ్వరి సి నర్సింహులుకోడూరు సుబ్రహ్మణ్యం. డివి రమణ కోడూరు గిరివిశ్వనాథ్. డివిజయ్ ,మణి సుబ్బరాయుడు లిలీల్ కుమార్ పాల్గొన్నారు.

## సుబ్బరాయుడు హత్య కేసులో ముద్దాయిల అరెస్ట్.



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** మేరీ నగర్‌లో జరిగిన సుబ్బరాయుడు హత్య కేసులో చింతకొమ్మదిన్నె పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయిలైన ఈశ్వరయ్య మరియు అతని అన్న పెంచలయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.1 వ తేది ఆదివారం రాత్రి మేరీ నగర్‌లో సుబ్బరాయుడు మరియు ఈశ్వరయ్య మధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘటన అనంతరం ఈశ్వరయ్య తన అన్న పెంచలయ్య, తన కుమారుడు శంకర్‌తో కలిసి కత్తి, రాడ్లు, కట్టెలు తీసుకొని సుబ్బరాయుడు ఇంటికి వెళ్లారు. అక్కడ చిన్న సుబ్బరాయుడును రాడ్లు, కట్టెలతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. అలాగే పెద్ద సుబ్బరాయుడిని కత్తితో పొడిచి దాడి చేశారు. తీవ్ర గాయాల పాలైన పెద్ద సుబ్బరాయుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఈ నెల 5వ తేదీ (05-02-2026) సాయంత్రం 3.20 గంటల సమయంలో ప్రధాన ముద్దాయిలైన ఈశ్వరయ్య మరియు అతని అన్న పెంచలయ్యలను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు వారిని రిమాండ్‌కు తరలించింది. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని చింతకొమ్మదిన్నె పోలీసులు తెలిపారు.

## న్యాయవాదుల సమస్యల కోసం పోరాడుతున్న చలసాని

**పులివెందుల మేజర్ న్యూస్:** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ కు జరగబోయే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎలక్షన్స్ లో మొదటి ఓటు వేయాలని పులివెందుల కోర్టు ఆవరణంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ మారుతి రెడ్డి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్న అభ్యర్థి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర అధ్యక్షులు చలసానిఅజయ్ కుమార్ బ్యాలెట్ పేపర్ నందు వరుస సంఖ్య నాలుగు ఉంటుందని దానికి ఎదురుగా రాయాలని వారు తెలిపారు న్యాయవాదులకు ఇళ్ల స్థలాల కోసం జూనియర్ న్యాయవాదులకు స్టైపండు పెంచాలని పోరాటాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ,పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తులసిరామ్, ఐ ఏ ఎల్ జిల్లా నాయకులు వెంకటరమణ, సుశీల్ కుమార్, పులివెందుల న్యాయవాదులు హరినాథ్ రెడ్డి, కే నరసింహారెడ్డి ,ప్రకాష్, రామ్మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.



## బైక్ ప్రమాదానికి గురైన టిడిపి కార్యకర్త



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలం లోని ముత్తుకూరు గ్రామపంచాయతీ బోడీశెట్టిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మద్దూరు శంకర్ ఉద్యోగరీత్యా హైదరాబాద్ వెళ్లిన అతనికి సోమవారం ఉదయం హైటెక్ సిటీ దగ్గర బైక్ పై వెళ్తున్న సమయంలో ఎదురుగా బైక్ పై వస్తున్న వాహనదారుడు ఢీకొనడంతో బైక్ తో సహా కిందపడిపోయి ప్రమాదం జరిగింది వెంటనే దగ్గరలోని ఆసుపత్రిలో ప్రథమ చికిత్స తీసుకొని మంగళవారం కడపలోని హిమాలయ హాస్పిటల్ లో చికిత్స కోసం అడ్మిట్ అయ్యాడు చికిత్స చేసిన డాక్టర్ చేయి విరిగిందని ఆపరేషన్ చేయాలని ఆపరేషన్ కోసం డబ్బులు ఖర్చు అవుతాయని భార్యకు తెలపడంతో ఏమి చేయాలో దిక్కుతోచడం లేదని భార్య తెలుపుతోంది ఈ సందర్భంగా టిడిపి కార్యకర్త శంకర్ మాట్లాడుతూ గతంలో నేను వైసిపి పార్టీలో మండల యూత్ లీడర్ గా క్రియాశీలకంగా పనిచేశానని టిడిపి నాయకులు నన్ను తెలుగుదేశం పార్టీలోకి రావాలని ఆహ్వానించడంతో టిడిపిలో చేరానని ఎలాగైతే నేను వైసీపీలో ఉన్నప్పుడు పనిచేశానో దానికి రెట్టింపుగా తెలుగుదేశం పార్టీ కోసం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నానని కష్టపడి పనిచేసిన కూడా కనీసం ఈ రోజున నాకు ప్రమాదం జరిగితే కూడా పట్టించుకునే నాయకులే మా ముత్తుకూరు పంచాయతీలో కానీ అట్లూరు మండలంలోని నాయకులు ఎవరూ కూడా పట్టించుకునే నాధుడే లేదన్నారు రాజకీయ నాయకులు కార్యకర్తలకు, ప్రజలకు మాటలు చెప్తారు పనులు చేయించుకుంటారు కానీ వారికి ఏదైనా ఆపద వస్తే మాత్రం ఆదుకోవడంలో ఏదో తెలియనట్లు నటిస్తున్నారంటే ఏమనుకోవాలో అర్థం కావట్లేదన్నారు సొంత పనులు మానుకుని పార్టీ కోసం నాయకుల కోసం వారి వెంట తిరిగి పనిచేస్తే ఏం జరుగుతుందో దానికి నేనే ఉదాహరణ అంటూ మద్దూరు శంకర్ వెల్లడిస్తున్నారు నాకు ప్రమాదం జరిగిందని సమాచారం తెలుసుకున్న మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు పొన్నవోలు సాంబశివరెడ్డి వెంటనే చరవాణి లో పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకుని డాక్టర్ తో ఫోన్ లో సంభాషించారని కడప హిమాలయ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోజున అందుబాటులో లేనని తిరుమల శ్రీవారి దర్శనంలో ఉన్నందున శుక్రవారం రోజున హాస్పిటల్ కు వచ్చి పరామర్శిస్తానని తెలిపాడని పేర్కొన్నారు వెంటనే స్పందించిన పొన్నవోలు సాంబశివారెడ్డికి మద్దూరు శంకర్ ధన్యవాదాలు తెలిపారు బాగున్నప్పుడు, కార్యకర్తలను ప్రజలను ఆకర్షించడానికి ఏమేమో ఇచ్చే హామీలు మాటలు ఇవన్నీ కూడా నీటి మూట లేనా అనేది మద్దూరు శంకర్ విషయంలో తెలుస్తోంది.



## విభిన్న ప్రతిభావంతులకు రైల్వే ఐడీ కార్డల పంపిణీ

**నందలూరు మేజర్ న్యూస్:** గురువారం విభిన్న ప్రతిభావంతుల (అంగవైకల్యం కలవారి యొక్క) రైల్వే దివ్యాంజన్ కార్డ్ అనగా రైల్వే టికెట్లు మరియు రిజర్వేషన్లు రాయితీ కొరకు దివ్యాంగులకు రైల్వే అధికారులు ఇచ్చేటువంటి సర్టిఫికెట్ యొక్క ఆన్లైన్ సేవలు ఈరోజు నుండి అట్టహాసముగా రైల్వే కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి మరియు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లాచైర్మన్ డాక్టర్ దేవిడ్ కళ్యాణ్ రాజ్ సమక్షంలో దివ్యాంజన్ సర్టిఫికెట్ కార్డ్ లు రైల్వే ఉన్నతాధికారుల సమన్వయంతో ఉచిత సర్వీసులతో ఆన్లైన్లో అప్లై చేయబడడం జరిగినది ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా నందలూరు మండల వైద్యాధికారి శరత్ కమల్ . మరియు వైద్య సహాయ సిబ్బంది మధుసూదన్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో వీరబల్లి జయకుమార్ రెడ్డి హ్యూమన్ రైట్స్ క్రైమ్ రీజినల్ చైర్మన్, పఠాన్ మెహర్ ఖాన్ సమాజసేవ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మరియు మాడ పూరి శ్రీరాములు ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించడం జరిగినది. మండల విభిన్న ప్రతిభావంతులు మాట్లాడుతూ ఈరోజు చాలా ఆనందకరమైన రోజుగా భావిస్తున్నామని అన్నారు. ఈ సేవలు ఇంకా మూడు రోజులపాటు కొనసాగుతాయని ఆర్గనైజింగ్ కమిటీ తెలపడం జరిగినది. దివ్యాంజన్ రైల్వే కార్డు కావాల్సినవారు నందలూరు నాగిరెడ్డిపల్లి గ్రామంలో హ్యూమన్ రైట్స్ ఆఫీసు నందు వచ్చి వివరాలు ఇవ్వవచ్చు అని, పూర్తి వివరాలకు సంప్రదించవలసినటువంటి నెంబర్లు దేవిడ్ కళ్యాణ్ రాజ్ 9652652402, మెహర్ ఖాన్ 7396500319..

## విద్యుత్ ఉత్పత్తి వినియోగానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రశ్నించిన ఎంపి



**నందలూరు మేజర్ న్యూస్:**పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వైయస్సార్ సీపీ రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి " పాల్గొని సభ నందు ప్రశ్నోత్తరాల సమయంలో భారతదేశం స్థాపిత అణు విద్యుత్ సామర్థ్యం యొక్క ప్రస్తుత పరిస్థితి మరియు 2031-32 నాటికి 22,480 మెగా వాట్ల పెరుగుదల, కాలక్రమం మరియు అభివృద్ధి దశల వివరాలతో సహా, ప్రస్తుతం ఉన్న అణు రియాక్టర్ ల సామర్థ్యం మరియు భద్రతను పెంచడానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుతం ఏర్పాటు చేయబడిన 24 రియాక్టర్లు మరియు అమలులో వివిధ దశల్లో ఉన్న 15300 మెగావాట్ల మొత్తం సామర్థ్యం కలిగిన 21 కొత్త రియాక్టర్లకు సంబందించిన వివరాలను, అణువిద్యుత్ సామార్థ్యాన్ని పెంచడం వల్ల పర్యావరణ ప్రభావాలకు సంబందించి ప్రభుత్వం ఏవైనా అంచనాలు నిర్వహించిందా ఆలా అయితే వాటి వివరాలను తెలియజేయాలని కోరారు.సాంకేతిక మౌలిక సదుపాయాలు మరియు శ్రామిక శక్తి అభివృద్ధి లో పెట్టుబడులు సహా, అణు విద్యుత్ ప్లాంట్ల భద్రత, సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని పెంచడానికి తీసుకున్న చర్యలు అదే విధంగా భారత దేశంలో అణుశక్తిని పెంచడానికి సవాళ్లు లేదా అడ్డంకులు ఉన్నాయా అలా అయితే వాటిని అధిగమించడానికి చర్యలు తీసుకొంటున్నారా అని లేకపోతే వాటికి గల కారణాలు తెలియజేయాలని కోరారు.ఈ అంశాలపై వ్యక్తిగత, ప్రజా ఫిర్యాదులు ఉ పెన్షన్లు మరియు ప్రధాన మంత్రి కార్యాలయం శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ లిఖిత పూర్వక వివరణ ఇవ్వడం జరిగింది.